# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | మంగళవారం, 09 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 186 | పేజీలు 08 | వెల : 6/-


## సంక్షేమానికి కత్తెరేస్తే పోరుబాట



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పేద ప్రజల కోసం గత ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ రద్దు చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా తమ బాధ్యత నిర్వహిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడతామని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. తెలిపారు. 50 సంవత్సరాల పాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నడూ కూడా పేద ప్రజల కోసం విప్లవాత్మకమైన, వినూత్నమైన కార్యక్రమాలను అమలు చేసేందుకు కూడా ఆలోచన చేసే సాహసం చేయలేని అన్నారు. తెలంగాణ భవన్ లో సోమవారం నిజామాబాద్ లోక్‌సభ సన్నాహక సమావేశానికి ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత, ఎంపి కె.కేశవరావు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులను ఉద్దేశించి కెటిఆర్ ప్రసంగించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన దళితబంధు, గృహలక్ష్మి, బిసి బంధు, గొర్రెల పంపిణీ వంటి కా ర్యక్రమాల అమలును నిలిపివేసే కుట్రను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని పేర్కొన్నారు. దశాబ్దాల పాటు కాంగ్రెస్ పాలనలో ఆర్థిక స్వావలంబనకు, అభివృద్ధికి నోచుకోలేని దళిత కుటుంబాల అభివృద్ధి కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా దళిత బంధు కార్యక్రమాన్ని తాము ప్రారంభించామని చె ప్పారు. దళితులను కేవలం ఓటు బ్యాంకుగా చూసి న కాంగ్రెస్, ఎన్నికల సందర్భంగా దళిత బంధును రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చి, దాన్ని మరిచిపోయిందని విమర్శించారు. ఇప్పటికే ఎంపిక చేసిన దళితబంధు లబ్ధిదారులను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. దళిత బంధు కోసం లబ్ధిదారులు బ్యాంకుల్లో ప్రారంభించిన అకౌంట్లను ప్రభుత్వం ఫ్రీజ్ చేస్తుందని అన్నారు. దీంతోపాటు గొర్రెల పంపిణీ కోసం తమ వాటాలుగా డీడీలు కట్టిన వారిని పట్టించుకోవడం లేదని వాపోయారు. నియోజకవర్గానికి మూడు వేల మందికి గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయడంలో భాగంగా తమ ప్రభుత్వం లబ్ధిదారులను గుర్తించి వారికి అవసరమైన ప్రొసీడింగ్స్‌ను అందించిన తర్వాత, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని రద్దు చేసిందని కెటిఆర్ మండిపడ్డారు. ఈ విధంగా పేదలు, దళితులు, బిసిల ప్రయోజనాలను దెబ్బకొట్టేలా కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వారికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

## అర్హుల గుర్తింపునకు

# ఇంటింటి సర్వే

- ఈనెల 30లోగా డేటా ఎంట్రీ పూర్తి చేస్తాం
- గత ప్రభుత్వ వైఫల్యాలన్నీ ఆధారాలతో బయటపెడతాం
- ప్రతి అర్హుడికి లబ్ధి చేకూరాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- అన్నీ చేస్తాం.. వందరోజులు ఓపిక పట్టండి
- దుష్ప్రచారం చేస్తే మాజీ మంత్రులైనా వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవు
- మీడియా సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రవ్యాప్తంగా ఆరు గ్యారంటీల అమలులో భాగంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించడానికి ఇంటింటి సర్వే నిర్వహిస్తామని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఇచ్చిన మాటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని, ఆరు గ్యారంటీలను వందరోజుల్లో తప్పకుండా అమలు చేస్తామని వెల్లడించారు. సోమవారం సచివాలయంలో మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష జరిపారు. ప్రజాపాలన దరఖాస్తులు.. తదుపరి కార్యాచరణపై చర్చించారు. ఆ సమావేశ వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ సచివాలయ మీడియా సెంటర్‌లో వెల్లడించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ కోటి ఐదు లక్షల దరఖాస్తులు ఆరు గ్యారంటీలకు రాగా, మరో 20 లక్షల దరఖాస్తులు రేషన్‌కార్డులు, ఉద్యోగాలు, భూ సమస్యలపైనా వచ్చాయన్నారు. 30వేల మందికిపైగా ఆపరేటర్లతో యుద్ధప్రాతిపదికన డేటాఎంట్రీ కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికే 13 నుంచి 14 శాతం వరకు ఎంట్రీ పూర్తయ్యిందని, మొత్తం పూర్తి చేసేందుకు ఈనెల 25 నుంచి 30వతేదీ వరకు సమయం పడుతుందని, ఆలోపు పూర్తి సమాచారం కంప్యూటరీకరిస్తామన్నారు. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డులను లింకప్ చేసి నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ హామీలన్నీ అందిస్తామని చెప్పారు. డేటాఎంట్రీ పూర్తయిన తర్వాత అర్హులందరి లిస్ట్ గ్రామాల వారీగా వెల్లడిస్తామన్నారు. ప్రతి దరఖాస్తుదారుడి ఇంటికి అధికారులు వెళ్లి వివరాలు మరోసారి పరిశీలిస్తారని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఈ చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అయితే, ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత 40 రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని గతంలో తామెప్పుడూ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డి, భట్టివిక్రమార్క, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహూల్‌గాంధీ, ప్రియాంక గాంధీలు సైతం ఎక్కడా ఆ తరహా వ్యాఖ్యలు చేయలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చి మంగళవారానికి నెలరోజులు అవుతుందని, ఈలోపే ప్రతిపక్షాలు విమర్శలకు దిగడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలరోజులు కూడా కాకముందే ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు నవ్వు తెప్పిస్తున్నాయన్నారు. విమర్శలు చేసే ముందు గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు గుర్తు తెచ్చుకోవాలన్నారు. గత ప్రభుత్వ తప్పులను ఆధారాలతో సహా ప్రజల ముందు పెట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీల అమలులో ప్రతిపక్షాలు, మీడియా సైతం ఓపిక పట్టాలని కోరారు. డేటాఎంట్రీ పూర్తయిన తర్వాత మంత్రివర్గ ఉపసంఘంలో విధి విధానాలపై చర్చిస్తామన్నారు. వీటన్నింటిపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేయని అర్హులైనవారు తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజాపాలన వెబ్‌సైట్ త్వరలోనే ప్రారంభిస్తామన్నారు.

### కమిటీలో ఎవరంటే..

ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలనకు కేబినెట్ సబ్‌కమిటీని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అధ్యక్షతన ఏర్పాటు చేసినట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సబ్‌కమిటీలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతోపాటు తాను సభ్యుడిగా ఉన్నానని పొంగులేటి చెప్పారు. ఈ కమిటీ ఆరు గ్యారంటీల అమలుపై చర్చించి ఒక నిర్ణయానికి వస్తుందని తెలిపారు. రేషన్‌కార్డులపైనా త్వరలోనే స్పష్టత ఇస్తామన్నారు. ప్రస్తుతం 89 లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయని, కార్డులు లేనివారి నుంచి ప్రజాపాలనలో దరఖాస్తులు తీసుకున్నామని చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ఈనెల 6వ తేదీ నుంచి అధికారులంతా ఓటర్‌లిస్ట్ ప్రక్రియలో ఉన్నారని, అయినా ఆరు గ్యారంటీల అమలు ప్రక్రియలో భాగంగా డేటాఎంట్రీ కొనసాగుతుందన్నారు. సంక్రాంతి తర్వాత మీడియా సంఘాలతో సమావేశం నిర్వహిస్తామని, గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన భూములకు సంబంధించిన జీఓలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చిస్తామని చెప్పారు.

# ఆరు గ్యారెంటీలపై కేబినెట్ సబ్ కమిటీ

### చైర్మన్‌గా ఉప ముఖ్యమంత్రి భట్టి, సభ్యులుగా మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రజాపాలన కార్యక్రమంలో ఐదు పథకాల దరఖాస్తులు స్వీకరించిన కాం గ్రెస్ ప్రభుత్వం వాటి అమలు కోసం కేబినెట్ సబ్ కమి టీ ఏర్పాటు చేసింది. చైర్మన్‌గా ఉప భట్టి విక్రమార్క సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, తనను నియమించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం ప్రజాపాలన తదుపరి కార్యచరణ పై సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రులు సచివాలయంలో ఏర్పాటు చేసి న మీడియా సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలకు సంబంధించిన విధివిధానాలు కేబినెట్ సబ్ కమిటీలో రూపొందించి తరువాత మంత్రివర్గ భేటీలో చర్చిస్తామన్నారు. రేషన్ కార్డులకు సంబంధిం చి త్వరలో స్పష్టత ఇస్తామని పేర్కొన్నారు. నిజమైన లబ్ధిదారులకు అభయహస్తం పథకాలు అందిస్తామని హా మీ ఇచ్చారు. ప్రజాపాలన కింద దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసిన అర్హులు ఉంటే తహశీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అధికారులు ఎన్నికల విధుల్లో ఉన్నారని అయినా దరఖాస్తుల డేటా ఎంట్రీ కొనసాగిస్తామన్నారు. ప్రతి గ్రామం, తండా నుంచి ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించామని, ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందించారు. దరఖాస్తు కేంద్రాల్లో ఎలాంటి గొడవలు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో దరఖాస్తులు తీసుకోవడం అధికారులు పనితీరుకు నిదర్శమన్నారు. అభయహస్తం హామీలకు సంబంధించి 1.05 కోట్ల దరఖాస్తులు వచ్చినట్లు, భూ సమస్యలు, రేషన్‌కార్డులకు ఇతర అంశాలకు సంబంధించి మరో 20 లక్షల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. అతి తక్కువ సమయంలో విజయవంతంగా 1.25 కోట్ల దరఖాస్తులు



స్వీకరించామని, ప్రతిపక్ష పార్టీ నాయకులు 40 రోజుల్లో హామీలు ఎలా నెరవేరుస్తారని విమర్శిస్తుంచడం సరికాదన్నారు. తాము ఎప్పుడు 40 రోజుల్లో హామీలు నెరవేరుస్తామని ప్రకటన చేయలేదని, వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పామన్నారు. యుద్ధప్రాతిపదికన దరఖాస్తుల డేటా ఎంట్రీ జరుగుతోంది. ఈనెల 30 వరకు దరఖాస్తుల డేటా ఎంట్రీ జరుగుతుందని వెల్లడించారు. ఎవరైనా కారు కూతలు కూస్తే ఊరుకోమని, ఎవరు ఎన్ని విమర్శలు చేసిన ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని, వందరోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేసిన తీరుతామని కుండ బద్దలు కొట్టారు. ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ వేగంగా జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 30 వేల మంది ఆపరేటర్లతో డేటా ఎంట్రీ చేస్తాన్నామన్నారు. ఎన్నికల హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పథకాలు అమలు కాలేదని నెల రోజులకే ప్రతిపక్షనాయకులు విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికీ వారు అధికారంలోనే ఉన్నామనే భ్రమలో ఉన్నారని ఎద్దేవా చేశారు. అసత్య ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత పాలకులు అబద్దాల ద్వారా ప్రభుత్వాన్ని నడిపి, రాష్ట్రాన్ని అప్పులమయం చేశారని విమర్శించారు. స్వేద పత్రం తరువాత సౌదపత్రం తీసుకొస్తారా అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం వచ్చిన నెల రోజులకే ఎందుకు ఉలిక్కిపడుతున్నారని ప్రశ్నించారు. 32 మెడికల్ కళాశాల బదులు 32 వాట్సాప్ యూనివర్శిటీలను పెట్టాల్సిందని, మాజీ మంత్రి కెటిఆర్ విమర్శలు చేసి విశ్వసనీయతను కోల్పోయారని ఎద్దేవా చేశారు.

## బస్సుల్లో ఒరిజినల్ కార్డులే చూపాలి

**పాన్‌కార్డ్, ఫోన్లు, జిరాక్స్ కాపీలు చెల్లవు**

**ఒరిజినల్ లేకుంటే టిక్కెట్ తీసుకోవాల్సిందే**

**'జీరో టిక్కెట్' లేకుంటే రూ.500 జరిమానా :**

**మహిళలకు టీఎస్‌ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్ స్పష్టీకరణ**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



'మహాలక్ష్మి' స్కీం ద్వారా బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే మహిళలు తప్పనిసరిగా చిరునామా, తాజా ఫోటోతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఒరిజినల్ గుర్తింపు కార్డులే చూపించాలని టీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. పలుమార్లు ప్రయాణికులకు ఈ విషయం చెప్తున్నా, బస్సుల్లో డ్రైవర్, కండక్టర్లతో వాగ్వివాదాలకు దిగుతున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. మహిళా ప్రయాణీకులు ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పాన్ కార్డులో అడ్రస్ ఉండదనీ, అందువల్ల ఉచిత ప్రయాణానికి చెల్లుబాటు కాదని పేర్కొన్నారు. ఇప్పటికీ కొందరు ప్రయాణీకులు స్మార్ట్ ఫోన్లలో, ఫొటో కాపీలు, కలర్ జిరాక్స్‌లు చూపిస్తున్నారనీ, ఇవేవీ ఉచిత ప్రయాణానికి చెల్లుబాటు కావని తేల్చిచెప్పారు. ఈ విషయంలో ఆర్టీసీ సిబ్బందితో వాగ్వివాదం వల్ల ఇతర ప్రయాణీకులు ఇబ్బందిపడుతున్నారనీ, ప్రయాణ సమయం కూడా పెరుగుతున్నదని చెప్పారు. మహిళా ప్రయాణీకులందరూ ఒరిజనల్ గుర్తింపు కార్డులు చూపించి జీరో టికెట్ తీసుకోవాలని కోరారు. ఒరిజినల్ గుర్తింపు కార్డు లేకుంటే కచ్చితంగా డబ్బు చెల్లించి టికెట్ తీసుకోవాల్సిందేనన్నారు. మహాలక్ష్మి పథకం తెలంగాణ ప్రాంత మహిళలకే వర్తిస్తుందనీ, ఇతర రాష్ట్రాల మహిళలు చార్జీ చెల్లించి విధిగా టికెట్ తీసుకుని సహకరించాలని కోరారు.

మిగతా 7లో..

## కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ మృతి పట్ల సంతాపం



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ శివశంకర్ మృతి చెందడం పట్ల జిల్లా అధికార యంత్రాంగం సంతాపం వ్యక్తం చేసింది. 2021 ఫిబ్రవరిలో నిజామాబాద్ జిల్లాలో బాధ్యతలు చేపట్టిన లేబర్ డిప్యూటీ కమిషనర్ రవిశంకర్, క్యాన్సర్ వ్యాధికి గురై చికిత్స పొందుతూ ఈ నెల 6న మృతి చెందారు. ఆయన మృతికి సంతాపం తెలుపుతూ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని కాన్ఫరెన్స్ హాల్ లో శివశంకర్ చిత్రపటానికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి. యాదిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. మకరందు, డీఆర్డీఓ చందర్, డీపీఓ జయసుధ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, కార్మిక శాఖ అధికారి యోహాన్, ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. శివశంకర్ అందించిన సేవలను కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు రైస్ మిల్ ఆపరేటర్ల ధర్నా




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

రైస్ మిల్లులో పనిచేస్తున్న ఆపరేటర్లు, హెల్పర్లతో కాలూర్ రోడ్ లోని ఏఐటీయూసీ కార్యాలయం నుంచి ప్రదర్శన నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ రైస్ మిల్ ఇండస్ట్రీలో గత అనేక సంవత్సరాలుగా ఆనవైతిగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కార్మికుల వేతనాలు పెంచుకోవడం జరుగుతుందని, గత లేతన ఒప్పందం కాల పరిమితం అక్టోబర్ 31తో ముగిసినా నవంబర్ ఒకటో తారీకు నూతన వేతనాలు అమల్లోకి రావలసి ఉన్న యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల నేటికీ పెంచకపోవడంతో ధర్నా నిర్వహించారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల వేతనాలు పెంచడంతోపాటు అందరికీ పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ కార్మికులకే మొదటి ప్రాధాన్యతగా ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించాలని, ఇతర రాష్ట్రాల కార్మికులకు కూడా కనీస వేతనాలు కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మెకు వెళతామని తెలియజేశారు. దీనికి సంబంధించిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందజేయగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు పి. నర్సింగరావు, యూనియన్ జిల్లా కార్యదర్శి బి. అనిల్ నాయకులు జాఫర్, రమేష్, బసప్ప, లాయక్, ప్రసాద్, తిరుపతిరెడ్డి, గంగాధర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ లోక్ సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో జిల్లా నాయకులు



టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ భవన్‌లో జరుగుతున్న బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో నిజామాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ కే. కేశవరావు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ స్పీకర్ లు పోచారం శ్రీనివాస్ రెడ్డి, మధుసూధనా చారి, ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి, మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గ శాసనసభ్యుడు బాజిరెడ్డి గోవర్ధన్, నిజామాబాద్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజవకర్గాల నుంచి ఎమ్మెల్యేలు బీగాల గణేష్ గుప్తా, ఆశన్న గారి జీవన్ రెడ్డి, జడ్పీ చైర్మన్ డి. విఠల్రావు, ఎమ్మెల్సీల, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మేయర్లు, మాజీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

### గోర్ సేన కామారెడ్డి జిల్లా అధ్యక్షులు దేగావత్ దేవి సింగ్ రాథోడ్

టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్



బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించి అధికారికంగా చేపట్టాలని గోర్ సేనా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు దేగవత్ దేవిసింగ్ రాథోడ్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం అయన మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ బ్రిటిష్ వారితో పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. అలాంటి వ్యక్తి జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని లేకుంటే బంజారాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.

## అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలి

### ఆహార, ప్రజాపంపిణీ శాఖ సంయుక్త కార్యదర్శి అశ్వని శ్రీవాస్తవ

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాల ఫలాలు అట్టడుగు వర్గాల వారికి అందేలా కృషి చేయాలని ఆహార, ప్రజాపంపిణీ శాఖ సంయుక్త కార్యదర్శి అశ్వని శ్రీవాస్తవ అన్నారు. సోమవారం ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామంలో కొనసాగిన సంకల్ప యాత్ర కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో ప్రజలు భాగస్వాములయ్యారు. ఆహార, ప్రజాపంపిణీ శాఖ సంయుక్త కార్యదర్శి అశ్వని శ్రీవాస్తవ ముఖ్య అతిథిగా విచ్చేయగా, ఆర్ డిఓ వినోద్ కుమార్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్, ఎల్ డిఎం శ్రీనివాస రావ్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆహార, ప్రజాపంపిణీ శాఖ సంయుక్త కార్యదర్శి అశ్వని శ్రీవాస్తవ మాట్లాడుతూ.. అర్హులైన వారు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకున్నప్పుడే ప్రభుత్వ సంకల్పం నెరవేరి ఆయా పథకాలకు సార్థకత చేకూరుతుందని సూచించారు. ఆయా వర్గాల వారి కోసం కేంద్రం అమలు చేస్తున్న పథకాల గురించి అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చాలని ప్రధాన లక్ష్యంతో భారత ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహిస్తోందని తెలిపారు. పేద ప్రజలకు మౌలిక సదుపాయాలైన పారిశుద్ధ్యం, ఆర్థిక సహాయం, ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్లు, పక్కా ఇండ్లు, ఆహార భద్రత, పౌష్టికాహారం, వైద్యం, స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్య అందించడంలో భాగంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, అర్హులైన లబ్ధిదారులు వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ – పిఎంజెఏవై, పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, దీన్ దయాల్ అంత్యోదయ యోజన, పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డ్,పీఎం పోషణ అభియాన్, హర్ ఘర్ జల్ –జల్ జీవన్ మిషన్, సర్వే ఆఫ్ విలేజెస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవైజ్డ్ టెక్నాలజీ ఇన్ విలేజెస్ ఏరియాస్,జన్ దన్ యోజన,జీవన్ జ్యోతి బీమా యోజన,సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, నానో ఫెర్టిలైజర్, ముద్ర యోజన తదితర పథకాల గురించి సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. వివిధ పథకాల కింద దరఖాస్తులు సైతం స్వీకరించారు. ఇప్పటికే కేంద్ర పథకాల ద్వారా ప్రయోజనం పొందిన పలువురు లబ్ధిదారులతో మాట్లాడించారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలు, గోడప్రతులు, క్యాలెండర్లను ఆవిష్కరించి ప్రజలకు పంపిణీ చేశారు. ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ సంకల్ప యాత్ర కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు,జిల్లా, మండల్ అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల సంక్రాంతి సందడి....

### పాఠశాలలో పండగ వాతావరణం...



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ పట్టణం రాకాసిపేట్ లోని ఇందూర్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండగ ముందస్తు సంబరాలను కన్నుల పండువగా, ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చక్కటి సాంప్రదాయ దుస్తులను ధరించి ముగ్గులు వేస్తూ పాఠశాల ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. సోమవారం నిర్వహించిన వేడుకలో పాఠశాల ప్రాంగణంలో పల్లెల్లో వుండే వాతావరణం మాదిరిగా వివిధ సెట్లను తయారుచేసి అబ్బురపరిచారు. నేటి తరం విద్యార్థులకు మన పండుగల విశిష్టత, సంప్రదాయాలు తెలియజేసేందుకే పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు సుధారాణి పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన పాఠశాల ఉపాధ్యాయు రాళ్లకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల వివిధ వేషదారణాలతో చేసిన నృత్యాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. భోగి మంటలను వేసి నృత్యాలు చేశారు సంక్రాంతి ముందస్తు సంబరాలను చిన్నారులు జరుపుకోవడంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొంటూ పాలు పొంగించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన మండల విద్యాధికారి నాగ్ నాథ్ ప్రాంగణంలో వేసిన సెట్టింగ్ లను చూసి హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల సిబ్బందిని, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ విద్యాసంస్థల డైరెక్టర్ కొడాలి కిషోర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్





మాక్లూర్ మండల పరిది సింగం పల్లి తాండా గ్రామానికి చెందిన యువకుడు రోడ్డుప్రమాదంలో మృతి చెందిన ఘటన వెలిగు చూసింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం పూర్తి వివరాలు ఇలాయున్నాయి. మృతుడు కిషోర్ హైదరాబాద్ లో యుండి బి టెక్ ఇటీవల పూర్తి చేశాడు. కిషోర్ తండ్రి కిషన్ విద్యత్ శాఖలో లైన్ మెన్ గా విదులు నిర్వహిస్తున్నాడు. విధినిర్వహణలోఅతనికి ప్రమాద వషత్తు విద్యుత్తు షాక్ తగిలి గాయలయ్యాయి. ఈ విషం తెలుసుకున్న మృతుడు కిషోర్ రెండు రోజులక్రితము కరెంట్ షాక్ తగిలిందిని, తెలియడముతో ఇంటికి వచ్చాడు. అలాగె మృతిని మేనత్త. విషయం తెలియడముతో చూడడానికి వచ్చి ఆదివారం రాత్రి 9:30 గంటలకు తిరుగుప్రయాణంలో కిషోర్ ద్విచక్ర వాహణముపై దింపడానికి వెలుచుండగా సరస్వతి నగర్ 2 మూలమలుపు దగ్గర ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహణం గట్టిగా డీకొట్టింది. దీనితో కిషోర్ అక్కడికి అక్కడనే మృతి చెందాడు. దీనితో సింగం పల్లి తాండా గ్రామంలో విశాదయచాయలు నెలకొన్నాయి. మృతుని అత్తకు అలాంటిగాయాలు కాలేదు. పోలీసులు మృతదేహన్ని ప్రభుత్వ దవాఖానకు తరలిచి పూర్తి వివరాలు సేకరిస్తున్నామని తెలిపినట్లు తాండవాసులు తెలిపారు.

## హెల్త్ సెంటర్ లో డాక్టర్లు, నర్సులను నియమించండి



టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

డిచ్పల్లి లోని తెలంగాణ యూనివర్సిటీలో గల హెల్త్ సెంటర్లో డాక్టర్లు, నర్సలను నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాచకొండ విగ్నేష్ డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో హెల్త్ సెంటర్ ను సందర్శించిన సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ హెల్త్ సెంటర్లో డాక్టర్లు,నర్సులు,ల్యాబ్ టెక్నీషియన్లు లేక విద్యార్థులకు అవస్థలు ఎదురవుతున్నా యూనివర్సిటీ యంత్రాంగం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. అదే విధంగా హెల్త్ సెంటర్ గతంలో కనీసం స్ట్రీట్ లైట్లు లేకపోవడం దారుణమని అన్నారు. అదే విధంగా హెల్త్ సెంటర్ లో విద్యా ర్థులకు అవసరమైన టాబ్లెట్లు కూడా దొరకక పోవడం యూనివర్సిటీ వైఫ ల్యానికి నిదర్శనమని అన్నారు. వెంటనే ఎంబీబీఎస్ డాక్టర్ లను నియమించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. అదే విధంగా యూనివర్సిటీలో 1200 వందల విద్యార్థులు ఉన్న చోటా విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యతను కల్పించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో యూనివర్సిటీ నాయకులు పవన్,సతీష్,సాగర్, దినేష్, ఛిత్రు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రచురించిన 2024 నూతన సంవత్సర డైరీని, క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుట్టిన తేదీ రికార్డులో లేని ఫ్యామిలీ పెన్షనర్లు అదనపు పెన్షన్‌ను పొందేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమాచారాన్ని ట్రెజరీ అధికారులు తెప్పించుకొని ఆ ప్రాతిపదికన 70 సంవత్సరాలు దాటిన వారికి క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ (అదనపు పెన్షన్) చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు చిత్ర మిశ్రా, యాదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ మకరంద్, జిల్లా అధికారులు రసూల్ బీ, జయప్రద, సంఘ నాయకులు రామ్మోహన్ రావు, మదన్మోహన్, నారాయణ, ప్రసాద్ రావు భోజారావు, వీరయ్య, గంగాధర్, రాధా కిషన్ లింగయ్య, లక్ష్మీనారాయణ, ప్రసాద్ అందే సాయిలు, బాబా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పరిధిలో బోర్డు లేని కాలనీ




టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి పట్టణంలో ఎస్ పి ఆర్ పాఠశాల ఆవరణలో ఉన్న కాలనీ. ఎస్ పి ఆర్ పాఠశాల యాజమాన్యం కొన్ని సంవత్సరాల క్రితం ఈ వెంచర్ ను ఏర్పాటు చేశారు. దీనికి స్వప్న లోక్ కాలనీ అని పేరు పెట్టారు. కానీ ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ ఈ కాలనీకి ఒక్క బోర్డు ఎక్కడా కూడా యాజమాన్యం ఏర్పాటు చేయలేదు. స్వప్నలోక్ కాలనీ అంటే అంతా స్వప్నంలోనే ఉండాలని అనుకున్నారో ఏమో. ఈ స్వప్నలోక్ కాలనీలో నివసించే వారంతా 90 శాతానికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పోలీసులే. కానీ ప్లాట్లు కొనేముందు ఎస్ పి ఆర్ పాఠశాల యాజమాన్యం వీరికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ కాలనీ ఏర్పడి ఇన్ని సంవత్సరాలు పూర్తయినా ఇప్పటివరకు ఎస్ పి ఆర్ యజమాన్యం కాలనీ వాసులకు కనీస అవసరాలైన సిసి రోడ్లు, పిల్లలకు గార్డెన్, విద్యుత్ సదుపాయాలు, మంచినీటికి అదనపు వాటర్ ట్యాంకు, దేవాలయం, కమ్యూనిటీ హాల్ లు నిర్మించి ఇవ్వకపోవడం గమనార్హం. కామారెడ్డి పట్టణానికి దూరంగా ఎస్ పి ఆర్ పాఠశాల వద్ద మంచి కాలనీ ఏర్పాటు అవుతుందని అందులో ఎక్కడెక్కడ నుంచో వచ్చి లక్షలు వెచ్చించి బిల్డర్లు నిర్మించిన ఇళ్ళు కొనుక్కుని ఉన్నామని, కానీ ఇక్కడ ఎస్ పి ఆర్ యాజమాన్యం కనీస సౌకర్యాలు ఇప్పటికీ కల్పించట్లేదని, ఇంకా ఎన్ని సంవత్సరాలు ఎదురుచూడాలని కాలనీవాసులు దుయ్యబట్టారు. అంతే కాకుండా బస్టాండ్లో ఆటో ఎక్కి స్వప్నలోక్ కాలనీకి వెళ్దామంటే అది ఎక్కడ ఉందని ఆటోవాల్లు అడుగుతున్నారని, ఎస్ పి ఆర్ పాఠశాల అని చెప్పి రావాల్సి వస్తుందని, కనీసం ఇప్పటికైనా ఒక బోర్డు ఏర్పాటు చేయాలని కాలని వాసులు వాపోతున్నారు. కాలనీ లోపల సైన్ బోర్డ్ లు కూడా లేవని ఎన్నోసార్లు వెంచర్ ఏర్పాటు చేసిన వారికి విన్నవించినా నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎస్ పి ఆర్ యాజమాన్యం స్వప్నలోక్ కాలనీవాసులకు కనీస అవసరాలు ఏర్పాటు చేయకపోతే దీనిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని, అవసరమైతే కాలనీ వాసులంతా కలిసి పోరాటం చేస్తామని తెలిపారు.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
09-01-2024



# మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం..

**సర్వే నెంబర్ 329లోని అక్రమ నిర్మాణాలను కూల్చివెయ్యండి...**
**పభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేపించి అమ్మడం దారుణం..**
**సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కుతాబుల్లాపూర్ మండలం గాజులరామరం డివిజన్ సర్వే నెంబర్ 329,326,342,307 లలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయ్యాలని నేడు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సిపిఐ నాయకులు జిల్లా కలెక్టర్ గౌతమ్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు గాజులరామరం డివిజన్లో గత నెల కొన్ని అక్రమ నిర్మాణాలు కూల్చివేశారని, కానీ అవి కొన్ని సర్వే నంబర్లో కొన్నిటిని మాత్రమే కూల్చివేసి మిగతావి అలాగే ఉంచారని తెలిపారు. అదే విదంగా సర్వే నెంబర్ 329 లో వెలిసిన ఒక్క అక్రమ నిర్మాణం కూడా కూల్చకపోవడం అధికారులపై అనుమానాలకు దారితీస్తుందని కావున అన్ని సర్వే నంబర్లలో వెలిసిన అన్ని నిర్మాణాలను ఎటువంటి పక్షపాతం లేకుండా వెంటనే కూల్చివేయ్యాలని కోరారు. ఇంకా ఆలస్యం చేస్తే మరింతమంది ప్రజలు మోసపోయే ప్రమాదం ఉందని తెలిపారు. సర్వే నెంబర్ 307 మిథిలా నగర్లో కొత్తగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని కానీ మండల రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని తెలిపారు. సర్వే నెంబర్ 12 ను సర్వే నంబర్ 445 గా చూపి గతంలో రెవెన్యూ అధికారులు పాతిన బోర్డును తొలగించారని ఈ విషయం పై ఆర్ డి ఓ,ఎమ్ ఆర్ ఓ చెప్పినప్పటికీ చర్యలు శూన్యమని అన్నారు. గాజులరామరం హొక్షిత్ ఎనక్లేవ్ లోప్రైవేట్ భూమికి అనుకోని ఉన్న ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేపించి అమ్మడం దారుణమని అట్టి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. బంధం చెరువు, కొత్త చెరువు,పరికి చెరువు కూడా అన్యాక్రాంతం అవుతుందని తెలిపారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వ భూమిని కాపాడి, కబ్జాలను ఆపి ప్రజల కోసం వినియోగించాలని దాని కోసం కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడ వద్దని కలెక్టర్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్, బాచుపల్లి మండల కార్యదర్శి శ్రీనివాస్, సీపీఐ నాయకులు ఇమామ్,ప్రభాకర్ లు పాల్గొన్నారు..

## ప్రజావాణి వినతులపై తక్షణమే స్పందించాలి



**జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లాకు సంబంధించి ప్రజలు అందించే వినతులపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. రాష్ట్ర స్థాయి ప్రజావాణి కార్యక్రమం వినతులను శాఖల వారీగా పంపించడం జరుగుతుందని,వాటిని వెంటదివెంట పరిశీలిస్తూ పరిష్కరించాలని సూచించారు. వినతులపై చేపట్టిన చర్యల గురించి వివరిస్తూ సమగ్ర నివేదికలు పంపించాలని అన్నారు. ఒకవేళ వినతులు పరిష్కారం కానట్లయితే,అందుకు గల కారణాలు తెలియజేయాలని సూచించారు. ప్రజావాణి వినతులపై చేపట్టిన చర్యలకు సంబంధించి ఇకపై వారం వారం సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో అడిషనల్ కలెక్టర్లు చిత్ర మిశ్ర,పి. యాదిరెడ్డి,మున్సిపల్ కమిషనర్ ఎం. మక రంద్,ఆర్డీవో చందర్,డిపిఓ జయసుధ,నిజామాబాద్ ఆర్డిఓ రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 63 ఫిర్యాదులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 63 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి. యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. మకరందు, డీఆర్డీఓ చందర్, డీపీఓ జయసుధ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డిఈఓ



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

టిపిటిఎఫ్ నిజామాబాద్ జిల్లా క్యాలెండర్, డైరీని జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎంఈఓ రామారావు, టిపిటిఎఫ్ నిజాంబాద్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ళ సురేష్, కార్యదర్శి మల్లేశం, గోపి లింబయ్య, ప్రధానోపాధ్యాయుడు వాసుదేవరావు, టి పి టి ఎఫ్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైనిక సంక్షేమానికి విద్యార్థుల చేయూత అభినందనీయం

**జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రాణాలను పణంగా పెట్టి దేశ రక్షణలో సైనికులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని, వారి సంక్షేమం కోసం సత్యశోధక్ విద్యార్థులు విరాళాలు సేకరించి చేయూత నివ్వడం అభినందనీయమని జిల్లా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు అన్నారు. సాయుధ దళాల సంక్షేమం కొరకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు తమ వంతు సామాజిక బాధ్యతగా భావించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం ద్వారా యాభైవేల రూపాయలు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కు రూ. 50వేల డిడిని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు మాట్లాడుతూ దేశంకోసం సైనికులు తమ జీవితాలను త్యాగం చేస్తూ, కుటుంబాలకు దూరంగా ఉండి దేశ సరిహద్దుల్లో భారత ప్రజలకు రక్షణగా ఉంటున్న త్రివిధ దళాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు సహాయాన్ని అందించి శత్రువుల దాడిలో ప్రాణాలు కోల్పోయి అమరులైన, అంగ వైఖల్యం పొందిన కుటుంబాలకు ఆసరాగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి, జిల్లా విద్యాధికారి ఎన్. వీ. దుర్గాప్రసాద్, నిజామాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి రాజేంద్రప్రసాద్, ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య, సైనిక సంక్షేమ శాఖ సిబ్బంది బాదం గంగా మోహన్, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుక్కకాటుతో బాలుడు మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.



బాలుడు కుక్కకాటుతో మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. వివరాలు ఇలాయున్నాయి కల్లెడి గ్రామానికి చెందిన బండారి కిట్టు,తండ్రి బండారి మధు వయస్సు 5 సంత్సరాలు. ఇతను తాతతో కలిసి పొలము దగ్గరికి వెళ్ళాడు. కిట్టి తాత,పొలందగ్గర పంటకాలువలో చెత్త తట్టు కున్నాదని తన బైక్ కిట్టును వదిలి చెత్త తోలిగుస్తుండగా అక్కడికి కుక్కవచ్చి కిట్టిను కరిచింది. ఈ ఘటన గత 15 రోజులక్రితం జరిగిందని కూటింబికులు ంతెలిపారు. కిట్టుకు జిల్లా ప్రభుత్వా ఆసుపత్రిలో చేకిత్సకు తరలించగా 3 మందు దుడులు అవసరమని డాక్టర్లు తెలిపారని మొదటి మొతాదు ఇప్పించామని,రెండవ మోతాఫీ ఇప్పించెలోపు కిట్టుకు వాంతు లయ్యని, దీనితో మెరుగుగైన వైద్యం కొరకు హైదరాబాద్ తర లిస్తుండెలోపు కిట్టు మరణించాడని స్థానికులు తెలిపారు.

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బసవపురం లక్ష్మీ నరసయ్య



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని పాలిటెక్నిక్ కళాశాల దగ్గర జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బస్వాపురం లక్ష్మి నర్సయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలపై అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా చేపట్టిన వీబీఎస్‌వైకి ప్రజలే అంబాసిడర్‌లు, అర్హులైన లబ్ధిదారులందరికీ వారు అర్హులైన ప్రయోజనాలను అందేలా చూడడమే అంతిమ లక్ష్యం అన్నారు. 2047 నాటికి భారతదేశం అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా ఉండాలని ప్రధాని నరేంద్ర మోదీ కోరుకుంటున్నారన్నారు. ఇందుకోసం ఆయుష్మాన్ భారత్, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన, పీఎం ఆవాస్ సహా 17 పథకాలపై కేంద్రం అవగాహన కల్పిస్తుందని,పీఎం ఉజ్వల యోజన', 'పీఎంఈజీపీ' వంటి ప్రజలకు అనుకూలమైన పథకాలు, ఉచిత ఎల్పిజి గ్యాస్ సిలిండర్లు, స్టవ్‌లను పొందడం పట్ల చాలా మంది లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు. మారుమూల గ్రామాల ప్రజలతో పాటు ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంచి అర్హులైన వారందరికీ కేంద్ర పథకాలు అందేలా చూడటమే ఈ "వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర" లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను బాధితునికి అప్పగించిన పోలీసులు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

నేటి దైనందిన జీవితంలో మనిషి ప్రతి పనికి మొబైల్ ఫోన్ తోనే ముడిపడి ఉంటుంది. అవతలి వ్యక్తికి కాల్ చేసి కేవలం మాట్లాడడానికి కాదు బ్యాంకింగ్ లావాదేవీలు, ఆన్లైన్ సేవలు, పర్సనల్ డేటా స్టోరేజ్ ఇలా అన్ని మొబైల్ లోనే అయిపోతున్నాయి. అలాంటి మొబైల్ పోయిందంటే ఎవరికైనా ఇబ్బందే. బోధన్ మండలంలోని భవానిపేట్ గ్రామానికి చెందిన మహేష్ గౌడ్ కు చెందిన మొబైల్ ఫోన్ కొన్ని రోజుల క్రింద పోయిందని రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులు స్మార్ట్ ఫోన్ ను ట్రేస్ చేసి దొరించుకున్నారు. సోమవారం బాధితుడు మహేష్ గౌడ్ కు బోధన్ రూరల్ ఎసై నాగ్ నాథ్ మొబైల్ ఫోన్ ను అందజేశారు. ఈ సందర్భంగా తన ఫోన్ ను అప్పజెప్పినందుకు గాను బాధితుడు రూరల్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మధ్యాహ్న భోజనం కార్మికుల ఆరు నెలల బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలి

**సిఐటీయు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్**




టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు రాక 6 నెలల నుంచి బకాయి బిల్లులు రాక నానా అవస్థలు పడుతున్నా ప్రభుత్వం మాత్రం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని అధికారులు వేధిస్తున్నారన్నారు. మార్కెట్లో కూరగాయలు, పప్పు దినుసుల ధరలు, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అందుతున్నాయన్నారు. అధికారులు మాత్రం పౌష్టికాహారం పెట్టాలని ఏజెన్సీ కార్మికులను వేధిస్తున్నారని, కోడిగుడ్డు ధర 7 రూపాయలు మార్కెట్లో ఉండగా ప్రభుత్వం మాత్రమే ఐదు రూపాయలు చెల్లించడం, మిగతా డబ్బులు కార్మికుల మీద భారం పడుతుందని తెలిసి కూడా ప్రభుత్వం ఏజెన్సీ కార్మికులను వేధిస్తున్నారన్నారు. అంతే కాకుండా వంట పాత్రలు చిల్లులు పడి మాడిపోతుంది ఇంతవరకు ప్రభుత్వం స్పందించలేదన్నారు. విద్యార్థులకు 15 రూపాయల స్లాబ్ రేట్లు చెల్లించాలని, వంట పాత్రలు ప్రభుత్వం ఇవ్వాలని, గుడ్డును ప్రభుత్వమే సరఫరా చేయాలని, నెల నెలా బిల్లులు చెల్లించాలని, స్థానిక ఎంఈఓ ద్వారా జైంట్ మీటింగ్ పెట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం వంట నిలిపివేసి ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు చామంతి, లక్ష్మి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, మండల నాయకులు శిరీష, సుజాత, జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి డిఆర్డిఓ సాయన్న తో కలిసి 46 ఫిర్యాదులు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా రెవెన్యూ,జిల్లా పంచాయతీ, పోలీస్ శాఖకు సంబంధించి 39 దరఖాస్తులు రాగా గిరిజన సంక్షేమం,ఉపాధి శాఖకు సంబంధించి రెండు వినతుల చొప్పున,భూమి కొలతలు,ఆబ్కారీ,మహిళా శిశు సంక్షే మానికి సంబంధించి ఒక్కో వినతి చొప్పున ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా అట్టి ఫిర్యా దులను సంబంధిత శాఖాధికారులకు ఎండార్స్ చేస్తూ అర్జీలను పెండింగ్ పెట్టకుండా వాటిని పరిశిలించి త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయిలో వచ్చే సమస్యలను సంబంధిత తహసీల్దార్లు,మండల పరిషద్ అధికారులు తగు చర్యలు తీసు కోవాలన్నారు. అదే విధంగా ప్రజాపాలన ద్వారా స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఎలాంటి తప్పి దాలకు తావులేకుండా నిర్ణీత కాలవ్యవవధిలోగా కంప్యూటర్ లో నమోదు చే యాలని సూ చించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏ.ఓ. మసూర్ అహ్మద్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
09-01-2024



# నిర్దిష్ట గడువులోపు సీఎంఆర్ లక్ష్యాన్ని సాధించాలి

**నిర్ణీత సమయంలో కస్టమ్ మిల్లింగ్ నిలువలు చేరేలా చూడాలి**

**రోజుకు 80 నుంచి 90 శాతానికి పైగా మిల్లింగ్ నిర్వహిస్తే తప్ప నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యం కాదు**

**పక్కదారి పట్టించినా, అక్రమాలకు పాల్పడినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**వీ.సీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీ.ఎస్ శాంతికుమారి**






టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిర్దిష్ట గడువులోపు సీ.ఎం.ఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యాన్ని సాధించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సీ.ఎం.ఆర్ ప్రగతిపై సమీక్ష జరిపారు.రైస్ మిల్లులకు సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యాన్నివేగవంతంగా మిల్లింగ్ జరిపించి, కోటా మేరకు భారత ఆహార సంస్థ (ఎఫ్ సీ ఐ)కు బియ్యం నిల్వలు చేరవేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. గత డిసెంబర్ 31 నాటికే ఎఫ్.సి.ఐకి సీ.ఎం.ఆర్ కోటాను చేరవేయాల్సి ఉన్నప్పటికీ, అనేక జిల్లాలలో మిల్లింగ్ ప్రక్రియ పెద్ద ఎత్తున పెండింగ్లోనే ఉండిపోయిందని అన్నారు. ఈ నెల 21 వరకు ఎఫ్.సీ.ఐ గడువు పొడిగించినందున, నిర్ణీత సమయంలోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ నిల్వలు చేరేలా చూడాలన్నారు. ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, రైస్ మిల్లుల వారీగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. మిల్లర్లు పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు మిల్లింగ్ జరిపేలా కృషి చేయాలని, ప్రతి రోజు కనీసం 80 నుండి 90 శాతానికి పైగా మిల్లింగ్ నిర్వహిస్తే తప్ప నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా బియ్యం నిల్వలను చేరవేయడం సాధ్యం కాదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైస్ మిల్లులను అధికారులు నిరంతరం సందర్శిస్తూ, పూర్తి స్థాయిలో మిల్లింగ్ జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. కేటాయించిన ధాన్యం నిల్వలను పరిశీలించాలని, ఎక్కడైనా పక్కదారి పట్టించినట్లు, అక్రమాలకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పీ.డీ.ఎస్ బియ్యం రీసైక్లింగ్ దందాను నిరోధించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద కుటుంబాలకు అందించే రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని, పోలీసు అధికారులను సమన్వయము చేస్తూ, అక్రమార్కులను గుర్తించి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.అభయహస్తం దరఖాస్తులను సకాలంలో అప్లోడ్ చేయాలి : సీ.ఎస్ ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా అభయహస్తం గ్యారంటీలకు సంబంధించి ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కలెక్టర్లకు సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా నిర్ణీత గడువులోపు ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. రోజువారీగా నమోదు తీరును పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయిలో ఎక్కడైనా సమస్యలను గుర్తిస్తే వాటిని పరిష్కరించాలని హితవు పలికారు. ఈ విషయమై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పందిస్తూ, ప్రజా పాలన కార్యక్రమం ద్వారా జిల్లాలో మొత్తం 4,76,321 దరఖాస్తులు వచ్చాయని సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. వాటిలో ఇప్పటికే 1,49,953 దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని, ప్రతిరోజూ కనీసం 60 వేళా దరఖాస్తులు అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ నెల 17వ తేదీ లోపు ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తి స్థాయిలో దరఖాస్తులు ఆన్ లైన్ లో నమోదు చేయిస్తామని అన్నారు. కాగా, ప్రజా పాలన కార్యక్రమాన్ని అన్ని జిల్లాలలో విజయవంతంగా నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి ప్రశంసించారని సీ.ఎస్ తెలుపుతూ.., కలెక్టర్లను అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి. యాదిరెడ్డి, డీఎస్ఓ చంద్రప్రకాష్, సివిల్ సప్లయిస్ డీ.ఎం జగదీశ్, డీపీఓ జయసుధ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ వర్కర్స్ సమ్మెపై

**ఎస్మా జివోను ఉపసంహరించుకోవాలియి**

**ఇప్టు డిమాండ్**



టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిసెంబర్ 12నుంచి ఆంధ్రప్రదేశ్ లో అంగన్వాడీ లు సమ్మె ను చేపట్టారు.దానికి ముందుగా వివిధ రూపాల్లో వినతిపత్రాలు, ధర్నాల రూపంలో ప్రభుత్వానికి తమ నిరసనను తెలియ చేశారు.అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అంగన్వాడీలు సమ్మెకు దిగారు.దీంతో సమ్మె విరమించుకోలేని పరిస్థితిలో అంగన్వాడీ లపై అత్యవసర సర్వీసుల చట్టం (ఎస్మా )ను ప్రయోగించేందుకు జీఓ నెంబరు2 ను విడుదల చేసింది.ఆచట్టాన్ని వెంటనే విర మించుకోవాలని ఇఫ్టు జిల్లా అధ్యక్షుడు వరదయ్య డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగన్వాడీ లను ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలని, సామాజిక భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తు సమ్మె బాట పట్టారని, ప్రభుత్వం వారి హక్కులను కాలరాస్తు, శ్రమ దోపిడీ చేస్తుందన్నారు. హక్కుల కోసం పోరాడుతున్న వారి పట్ల మాన వీయ కోణంలో ఆలోచించి సమస్యలు పరిష్కారం చేయ కుండా నియంతృత్వ పద్ధతిలో సమ్మె ను అణచివేయాలని చూడడం దుర్మార్గ మైనదని ఇఫ్టు భావిస్తుందన్నారు. అంగ న్వాడీలపై ప్రయోగించే ఎస్మా ను ఉపసంహరించుకొని అంగన్వాడీ ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఇఫ్టు డిమాండ్ చేస్తుందని తెలిపారు.లేని పక్షంలో కార్మిక వర్గం నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు.

## అర్అర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్ అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నందిపెట్ మండలం కంఠం గ్రామానికి చెందిన జంగాం సిద్దయ్యకు ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్ ను అందజేశారు. ఇటీవల ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి గ్రామ పర్యటనలో భాగంగా వికలాంగుడు సిద్దయ్య తనకు సైకిల్ ఇవ్వాలని కోరగా వెంటనే స్పందించి ఫౌండేషన్ సభ్యులకు సూచనలు చేశారు. దీంతో సోమవారం అంకాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రాంగణంలో వికలాంగునికి సైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ విద్య, వైద్యం కోసం ఫౌండేషన్ పార్టీలకు అతీతంగా ముందు ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న, భుమేష్, సంతోష్ రెడ్డి, సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.

## సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వీర జవాన్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



**కలెక్టర్ చేతుల మీదుగా ఒక్కో కుటుంబానికి మూడు లక్షల చెక్ అందజేత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రిటైర్డ్ కల్నల్ పి. రమేష్ కుమార్, సంచాలకులు, సైనిక సంక్షేమ శాఖ, హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం వారు అర్మేడ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ఫండ్ నుంచి మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన ఆర్మీలో విధులు నిర్వహిస్తూ విధి నిర్వహణలో మరణించిన ముగ్గురు సైనికుల కుటుంబ సభ్యులకు ఒక్కో కుటుంబానికి మూడు లక్షల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా లోని ఇందల్వాయి మండలం చంద్రయన్ పల్లి గ్రామానికి చెందిన చెవుల సుకన్య భర్త అయిన చెవుల ప్రశాంత్, బోధన్ మండలంలోని కుమ్మన్ పల్లి గ్రామానికి చెందిన నీరడి శిరీష, భర్తఅయిన నీరడి గంగా ప్రసాద్, కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈగ స్వరూప భర్త అయిన ఈగ జైపాల్ వారి కుటుంబాలకు ఆర్థిక సహాయమును ఒక్కొకరికి రూ.3,00,000/- ల చెక్కులను జిల్లా కలెక్టర్ కార్యాలయాంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి, డి. రమేష్, సిబ్బంది ఫహీముద్దీన్, బదాం గంగా మోహన్, లక్ష్మణ్, ఉమెర్, సత్యశోధక్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## శబరిమలై దర్శనానికి బయలుదేరిన అయ్యప్పలు



టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:

బాన్సువాడ అయ్యప్పస్వామి సన్నిదానం నుండి మాలధారణ స్వాములు సోమ వారం ఆలయ గురు స్వాములతో ఇరు ముడి కట్టుకున్నారు.ఆలయ వ్యవ స్థాపక గురుస్వాములు బెజుగం శంకర్ గురు స్వామి,కొత్తకొండ భాస్కర్ గురు స్వామి,ఆలయ అధ్యక్షుడు ముదిరెడ్డి విఠల్ రెడ్డి,సీనియర్ గురు స్వాములు మామిడ్ల రాజు గురుస్వామి,పిన్నురి మల్లికార్జున్ గురుస్వామి,ర్యాల విఠల్ రెడ్డి గురు స్వాముల ఆధ్వర్యంలో సుమారు 60 మంది స్వాములు ఇరుముడి లు కట్టుకుని శబరిమల యాత్ర కు బయలు దేరారు.అంతకు ముందు ఆలయంలో ఆలయ అర్చకులు జపాల పాండురంగ శర్మ,సావేల పురుషోత్తమ శర్మ,శ్యామ్ రావ్ కులకర్ణి ల అర్చకత్వంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు మరియు పడి పూజ నిర్వహించారు. మధ్యాన్నం ఆలయ అర్చకులు జపాల పాండురంగ శర్మ తో పాటు ఆయన శిష్య బృందం ఇరుముడి స్వాముల కు మరియు వారి కుటుంబాలకు, ఆలయానికి వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఉరి వేసుకుని యువకుని ఆత్మహత్య



టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని అంగడి బజార్ ప్రాంతంలో నివాసముండే రితిక్ (23) అనే యువకుడు ఆదివారం రాత్రి ఇంట్లో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు బాన్సువాడ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన ప్రకారం మద్యానికి బానిసై జులాయిగా తిరుగుతూ ఎటువంటి పని చేయకుండా ఉండేవాడని, కుటుంబ సభ్యులు మందలించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. గతంలో సైతం రెండుసార్లు ఆత్మహత్యకు యత్నించాడని, ఆదివారం జియా వైర్ తో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు, తల్లి లక్ష్మీబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని వివరించారు.

## పి.ఆర్.టి.యు.టి.ఎస్.నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల వనరుల కేంద్రంలో పి.ఆర్.టి.యు.టి.ఎస్. నూతన సంవత్సర క్యాలెండర్ ఆవి ష్కరణ జరిగింది. కార్య క్రమానికి ముఖ్య అతి థులుగా చింతకాని ఎం.పి.పి. శ్రీ కె. పూర్ణయ్య,ఎం.ఆర్.ఓ. శ్రీ రమేష్ , ఎంపీడీవో. శ్రీనివాస రావు, స్పెషల్ ఆఫీసర్, సతీష్ ఎంపీ ఓ. రవీందర్, సూపరింటెండెంట్ శ్రీమతి. కె. రాజ్య లక్ష్మి విచ్చేసి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్య క్రమంలో పి.ఆర్.టి.యు. రాష్ట్ర అసో సియేట్ అధ్యక్షులు పి .వెంకటేశ్వర్ రెడ్డి, మరియు మండల అధ్యక్ష, కార్య దర్శులు ఎస్ రమణారావు,బి ప్రభాకర్ రెడ్డి, మండల నాయకులు కిషన్ రావు,శివ నారాయణ రెడ్డి సాదత్ అలీ, కృష్ణారావు, ఎన్.విజయ భాస్కర్, శ్రీనివాసరావు,సీతారాం రెడ్డి ,వల బజ్జి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల కు రైస్ మిల్లర్లు విడుదల లక్ష్యాన్ని పూర్తిచేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి






సిఎంఆర్ డెలివరీ టార్గెట్ ను పూర్తి చే యాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు. లక్ష్యాలు పూర్తి చేసే వరకు సంబంధిత మిల్లులను అధి కారులు తనిఖీలు చేపట్టాలని సూచించారు. సోమ వారం హైదరాబాద్ డా.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచి వాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరాఫరాల శాఖ అధికారులతో ప్రజా పాలన ధరకాస్తుల కంప్యూట రీకరణ, కష్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వానాకాలం , యాసంగి పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన ముఖ్య కార్యదర్శి శాంత కుమారి, ప్రధాన కార్య దర్శి, పౌర సరఫరాల కమిషనర్ డిఎస్ చౌహన్ లు సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వానాకాలం, యాసంగి 2202-2023, మిల్లర్లు వారికి కేటాయించిన రోజు వారి లక్ష్యాలను మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం, ప్రతిరోజు టార్గెట్ పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన (6) గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కంప్యూటరికరీణ వేగవంతంగా స్పష్టంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు,ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులతో సీఎంఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచనల మేరకు జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా సీఎంఆర్ డెలివరీ టార్గెట్ పూర్తి చేయుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యాలు పూర్తి చేయువరకు సంబంధిత మిల్లులును అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ మల్లికార్జున బాబు, డిఎం సివిల్ సప్లై అభిషేక్ సింగ్, డి ఎల్ పి ఓ సాయిబాబా పాల్గొన్నారు.

## విభాగ్ స్థాయి ఖేల్ కూద్ పోటీలో విజయం సాధించిన శిశు మందిర్ విద్యార్థులకు అభినందనలు



టైమ్స్ ఆఫ్ వార్త ౹- బాన్సువాడ:

జనవరి - 5 , 6 తేదీలలో కామారెడ్డి కేంద్రంగా రెండు జిల్లాలు అనగా కామారెడ్డి , నిజామాబాద్ విభాగ్ స్థాయి ఖేల్ కుదు పోటీలు జరిగాయి. ఆ పోటీలలో సంకుల స్థాయిలో పాల్గొని గెలుపొందిన వారు విభాగ్ స్థాయిలో పాల్గొనడం జరిగింది. పోటీలలో పాల్గొని మన బాన్సువాడ పాఠశాల విద్యార్థులు 7 ప్రథమ బహుమతులు, 7 ద్వితీయ బహుమతులు, 4 తృతీయ బహుమతులు గెలుచుకోవడం జరిగింది. వీరిని పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు, ప్రధాన ఆచార్యులు, ఆచార్యుల బృందం అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు నాగిరెడ్డి, ప్రబంధ కారిని సభ్యులు బెజూగం సత్యనారాయణ గుప్తా, తాడ్కోల్ భూంరెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తెస్తాం

**టిడిపి రాష్ట్ర నాయకులు గట్టు ప్రసాద్ బాబు, ఇన్చార్జి చాడ మరియా సురేఖ**



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

ప్రజా సమస్యలపై పోరాడడం ద్వారా భాద్యతాయుతమైన, ప్రతిపక్షంగా పని చేయడం ద్వారా తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పునర్వైభవంహొతీసుకొస్తాం అని ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కూడా మాజీ చైర్మన్ గట్టు ప్రసాద్ బాబు అన్నారు. సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గం పట్టణ కేంద్రంలో విస్తృత స్థాయి సమావేశం భారతీయ థియేటర్ నందు టిడిపి నిజకవర్గం ఇంచార్జి చాడ మరియా సురేఖ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిదిలుగా గట్టు ప్రసాద్ బాబు హాజరై, మాట్లాడుతూ కాంగ్రెస్ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం కావున ఇచ్చిన హామీల అమలు, పరిపాలన తీరుపై కొంత సమయం ఇచ్చి స్పందించాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో ఇచ్చిన హామీలు అమలు విషయంలో గానీ, పరిపాలన విషయంలో గానీ ఏమైనా లోపం జరిగితే ప్రజల తరుపున నిలబడి బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా నిలబడాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీపైన ఉంది. రాష్ట్రంలో సాగునీరు, కరెంటు లాంటి ఎన్నో సమస్యలు ఉన్నాయి. వీటి విషయంలో ప్రజల తరపున నిలబడాల్సిన అవసరం ఉంది. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలా వ్యవహారించకుండా చూసుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ విషయంలో ప్రజలను చైతన్య పరచాల్సిన, ఏకం చేయాల్సిన భాధ్యత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై ఉందని అన్నారు.

ప్రతి తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పార్టీ పునరుత్తేజం కోసం, గ్రామ బూతు స్థాయి నుండి గ్రామ కమిటీ నుండి అనుబంధ సంఘాలు, మండల కమిటీలు, నియోజకవర్గ స్థాయిలో ఉండాలని, పార్టీ కోసం పని చేయాలని రాబోయే పార్లమెంటు ఎంపీ ఎన్నికల్లో గాని, స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేసి, పార్టీకి పునర్వైభవం కోసం అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు జి.ఎల్ శ్రీధర్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాగవెల్లి సురేష్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎలుగు వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్, భూపాలపల్లి కోఆర్డినేటర్ ముక్కిరాల జనార్దన్ రావు, పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్, ఉమ్మడి వాణిజ్య మాజీ అధ్యక్షులు వెలగందల రవీందర్ గుప్తా, పార్లమెంట్ కార్యదర్శి తాటికాయల అనిల్, పర్వతగిరి మండల అధ్యక్షులు మాదాసి సమ్మయ్య, అయినవోలు మండల అధ్యక్షులు సంద్ర మల్లాజీ, పార్లమెంట్ నాయకులు నీలం పరుశరాములు, పున్నేలు గ్రామ పార్టీ అధ్యక్షులు కొమురయ్య, వర్ధన్నపేట నియోజకవర్గ వివిధ మండల, గ్రామాల నాయకులు చాడ కరుణాకర్, తెలుగు యువత మండల అధ్యక్షులు సృజిత్ తరుణ్, వరుణ్, మహిళ నాయకురాలు సుజాత, లక్ష్మి, ఎలీషా, ఉపేంద్ర, లలిత, ఆరోగ్య, రజాక్, భరత్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర




టైమ్స్ ఆఫ్ వార్త నిజాంపేట - మెదక్

మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని కె వెంకటాపూర్ గ్రామంలో వికాసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్, ఎంపీటీసీ భాగ్యమ్మ, ఉప సర్పంచ్ శేఖర్, వార్డ్ సభ్యులు నవీన్, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్, బ్యాంక్ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్, ఎ ఈ ఓ శ్రీలత, రమ్య, అర్చన, స్వాతి, అంగన్వాడీ టీచర్లు అరుణ, యహొూద, ఆశా వర్కర్ కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ కైలాష్, సీఏ కవిత, విఓఏ లు శ్యామల, లావణ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటలను పరిశీలన



టైమ్స్ ఆఫ్ వార్త నిజాంపేట - మెదక్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో ఏ డి ఏ వసంత,సుగుణ పలు రైతుల పంట పొలాలను సోమవారం పరిశీలించారు.మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఉధృతి అధికంగా ఉన్నందున ఏమమీక్షన్ బెంజోయెట్ 80 గ్రా/ ఏ సి మందును పిచికారి చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ కావేరి,రైతులు దేవరాజ్,తదితరులు పాల్గోన్నారు.

# శోభాయమానంగా అయోధ్య శ్రీ రామచంద్రుని బాలాక్షింతలు ఊరేగింపు



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఖమ్మం నగరంలోని 25, 26వ డివిజన్లో రిక్కా బజార్ మేదర్ బజార్ నుంచి అంబా భవాని ముత్యాలమ్మ గుడి సెంటర్ నుంచి సుగ్గల వారి తోట నుంచి రంగాచారి హాస్పిటల్ నుంచి రామాలయం వరకు అయోధ్య శ్రీ రామచంద్రుని బాలాక్షింతలు డివిజన్ ప్రజలతో శోభాయమానంగా ఊరేగించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ శ్రీరాముని బాల అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. శ్రీరాముని ప్రతిష్ఠరంతరము కుటుంబ సమేతంగా శిరస్సును ధరించాలని అదేవిధంగా రామాలయ ప్రతిష్ట రోజున ప్రతి ఇంట 5 దీపాలు వెలిగించాలని ఇంటి ముందు రెండు దీపాలు దేవుని వద్ద రెండు దీపాలు తులసి కోట వద్ద ఒక దీపం నుంచి స్వాభిమానం చాటాలని ప్రజలను కోరడం జరిగినది భవ్యమైన రామ మందిర నిర్మాణము చేపట్టిన అయోధ్య ట్రస్టుకు తెలియజేయడం జరిగినది భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ చేతుల మీదగా సాధుసంతవుల సన్నిధిలో శ్రీరాముని ప్రతిష్ఠ జరగటం మన హిందూ జాతికి గర్వకారణమని తెలిపారు. ఈ శోభాయాత్ర కార్యక్రమంలో బిజెపి నాయకులు బండారు శ్రీనివాసరావు పాపని నాగ ఆకుల మురళి భవసార అధ్యక్షులు గోజే శ్రీనివాసరావు శ్రీనివాసరావు అంబా భవాని చైర్మన్ కోటి శ్రీను మందిర చైర్మన్ గుజ్జర్ రవికుమార్ రామిశెట్టి నరసింహారావు గోసు సర్వేశ్వరరావు ఈగల రాజుగారు గుండెబోయిన నాగేశ్వరరావు గారు మహేంద్ర శ్రీనివాస్ రావు మహిళలు మారుతి విశాలి గోజే లక్ష్మీపార్వతి గుజ్జుర రజినీ బాయి రామిశెట్టి అనంత కుమారి డోలేస్వర్ ఉదయ్ కుమార్ నాయుడు పురోహిత కన్వీనర్ శేష ఫణి కుమార్ శర్మ కార్యదర్శి జిలుగుల సతీష్ శర్మ చింతా ప్రసాద్ శర్మ రాష్ట్రీయ సేవా ప్రముఖ సుబ్బి రాము ఊరుకొండ ఖాదర్ చల్లా నాగమణి త్వరిత మారుతి భార్గవి తదితర రామభక్తులు పాల్గోన్నారు.

# జడ్పిటిసీ నిధులతో బోరు బావి తవ్వకం

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



ఎల్లారెడ్డి నియోజక వర్గం లింగంపేట్ జడ్పి టిసీ శ్రీలత సంతోష్ రెడ్డి నిదులతో సూరాయి పల్లి స్కూల్ తండా లో ప్రజల నీటి దాహం తీర్చుడానికి సోమవారం బోర్ వేసారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు లింగంపేట్ మండల సూరాయిపల్లి స్కూల్ తండా లో మదన్ మొహన్ ఆదేశాలతో తండా లో మంచి నీటి సమస్య వుంది.కావును జిల్లా పరిషత్ నిధులతో ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి బోర్ పెయింట్ వేయడం జరుగింది. ఈ కార్యక్రమంలో మోతె సర్పంచ్ రాంరెడ్డి రాజశేఖర్, టీపీసీసీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి మైనారిటీ రాఫియోద్దీన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ మైనారిటీ ఉపాధ్యక్షులు పాషా, గ్రామ నాయకులు, ఉప సర్పంచ్ కవిత తారీయ, సక్ర నాయక్, జిల్య, లక్ష్మన్, శ్రీరాం, గోపియా, తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులను పోర్టల్ లో నమోదు నిర్ణీత సమయంలోగా పూర్తి చెయ్యాలి

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను, ప్రజాపాలన పోర్టల్ లో నమోదు ప్రక్రియను ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని, నిర్ణీత సమయంలోగా పూర్తి అయ్యేలా కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన కార్యక్రమ ప్రత్యేక అధికారులతో డాటా నమోదుపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం క్రింద జిల్లా వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దరఖాస్తుల స్వీకరించడం జరిగిందని, ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో 3,78,788 దరఖాస్తులు, పట్టణ ప్రాంతాల్లో 1,09,764 దరఖాస్తులు, మొత్తంగా 4,88,316 దరఖాస్తులు వచ్చాయన్నారు. జిల్లాలో 40 ప్రాంతాల్లో 1,310 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించి, డాటా ఎంట్రీ ప్రక్రియ జనవరి 5 నుండి ప్రారంభించి, ఈ నెల 12లోగా పూర్తయ్యేలా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. సోమవారం వరకు సుమారు 2 లక్షల డాటా ఎంట్రీ పూర్తయినట్లు ఆయన అన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు, వారికి సూచించిన ప్రదేశాల్లో మాత్రమే ప్రక్రియ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయితీ కార్యదర్శులు డాటా ఎంట్రీ ప్రదేశంలో ఉండి, ప్రక్రియ కు సహకరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేక అధికారులు డాటా ఎంట్రీని సూపర్ చెక్ చేసి, ప్రక్రియ ను తనిఖీ చేయాలన్నారు. డాటా ఎంట్రీ ఎలాంటి తప్పులు లేకుండా, వంద శాతం ఎర్రర్ ఫ్రీ గా ఉండేట్లు దృష్టి పెట్టాలన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జెడ్పి సిఇఓ అప్పారావు, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమీషనర్ విష్ణు యస్.వారియర్ కు ఆత్మీయ వీడ్కోలు





టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

బదిలీపై కేంద్ర సర్వీసులకు వెళ్తున్న పోలీస్ కమీషనర్ విష్ణు యస్. వారియర్ కు ఖమ్మం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు.నగరంలోని కెఎల్ సి లో జరిగిన కార్యక్రమంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, మినిస్ట్రీయల్ స్టాఫ్, పోలీసు సిబ్బంది హాజరై ఘనంగా సన్మానించారు. లువురు పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సర్వ సాధారణ మైనప్పటికి శాంతి భద్రతలు తనదైన శైలిలో పరిరక్షిస్తూ ప్రజలకు దగ్గరయ్యేలా... బాధితులకు అండగా నిలవాలనే ఐడియాలజీతో తాను పనిచేస్తూ..జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సమన్వయం పరుస్తూ విజయవంతంగా ముందుకు నడిపించిన జిల్లా పోలీస్ అధికారి బదిలీ కావటం కొంత బాధాకరమని అన్నారు. కీలకమైన కేంద్ర సర్వీస్ విభాగానికి వెళ్తున్న పోలీస్ కమిషనర్ మరిన్ని విజయాలు సాధించాలని అకాంక్షించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సిబ్బంది తనపై చూపిన అభిమానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆధ్వర్యంలో పోలీస్ యంత్రాంగం మరింత సమర్ధవంతంగా పని చేయాలన్నారు. జిల్లాతో ఉన్న అనుబంధాన్ని, మీ అందరి సహకారాన్ని ఎన్నటికీ మరువలేనని అన్నారు. మరో రెండు రోజుల్లో కేంద్రం సర్వీస్ లోని కీలక విభాగంలో భాధ్యతలు తీసుకునేందుకు వెళ్తున్నట్లు తెలిపారు.కార్యక్రమం ఆనంతరం ఆయనపై పూల వర్షం కురిపిస్తూ పోలీస్ సిబ్బంది అభిమానాన్ని చాటుకున్నారు.ఈరోజు కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, ఏసీపీలు గణేష్, హరికృష్ణ, ప్రసన్న కుమార్, భస్వారెడ్డి, రహెమాన్, రామనుజం, శివరామయ్య, రవి, ర్సయ్య, సుశీల్ సింగ్, ఆర్ ఐలు, సిఐలు, ఎస్సేలు, సెక్షన్ సూపరిండెంట్ జానకీరాం పాల్గొన్నారు.

# డాటా నమోదు ఖచ్చితత్వంతో చేయాలి

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**



టైమ్స్ అఫ్ వార్త -ఖమ్మం

డాటా నమోదు,ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు.సోమవారం కలెక్టర్,కొనిజర్ల మండలం తనికెళ్ల గ్రామంలోని విజయ ఇంజనీరింగ్ కళాశాలలో చేపడుతున్న డాటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎన్ని దరఖాస్తులు ప్రజాపాలన పోర్టల్ లో నమోదు చేసింది,ఏమైనా సందేహాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.రేషన్,ఆధార్ కార్డు నెంబర్లు జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ఫిజికల్ దరఖాస్తులో ఉన్న వివరాలు సరితూగాలన్నారు.డాటా ఎంట్రీని ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.దరఖాస్తులను డాటా ఎంట్రీ ఆపరేటర్లు సూచించిన ప్రదేశంలో మాత్రమే నమోదు ప్రక్రియ చేపట్టాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి సుమ,కొనిజర్ల ఎంపిడివో మహాలక్ష్మి, తహసీల్దార్ తఫజుల్ హుస్సేన్,అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలన డేటా ఎంట్రీ పనిలో నిమగ్నమైన ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది

**ఆన్లైన్ డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న ఎంపీడీవో బయ్యారపు అశోక్**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో ప్రజా పాలన వెబ్సైట్లో డేటాను నమోదు కార్యక్రమాన్ని ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్లు నమోదు కార్యక్రమం చేపట్టారు నమోదు కార్యక్రమాన్ని ఎంపీడీవో బయ్యారపు అశోక్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసేటప్పుడు దరఖాస్తు దారిని పేరు, వారు ఏ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు, రేషన్,ఆధార్ కార్డుల వివరాలూ దరఖాస్తు పత్రంలో నమోదు చేసిన తదితర సమాచారాన్ని పక్కాగా డేటాను నమోదు చేయాలన్నారు. అలాగే దరఖాసుదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు లేకుండా ఆపరేటర్లు నమోదు చేయాలని వారికి సూచించడం జరిగింది. మండలం లో పలు గ్రామాల నుంచి స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తుదారుల యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసే డేటా తోనే ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతాయి కాబట్టి ఆపరేటర్లు చాలా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు,

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 09-01-2024
6

# లక్ష్యాలను నిర్దేశిత సమయంలో పూర్తి చేయ్యాలి

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

2022-23 వానాకాలం, యాసంగి సీఎంఆర్ రైస్ డెలివరీ, ప్రజాపాలన దరఖాస్తుల ఆన్ లైన్ నమోదు లక్ష్యాలను నిర్దేశిత సమయంలో పూర్తి చేసే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సచివాలయం నుంచి 2022-23 వానా కాలం, యాసంగి సీఎంఆర్ రైస్ డెలివరీ, ప్రజాపాలన దరఖాస్తుల ఆన్ లైన్ నమోదు పై జిల్లా కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో కలిసి నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. 2022-23 వానాకాలం, యాసంగి పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీ, రేషన్ బియ్యం రీసైక్లింగ్ కాకుండా తీసుకోవాల్సిన చర్యలు, పెండింగ్ ధాన్యం కొనుగోలు గురించి తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. నిర్దేశిత గడువు జనవరి 31 లోగా సీఎంఆర్ రైస్ సరఫరా పూర్తయ్యేలా చూడాలని, రేషన్ రీసైక్లింగ్ కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ ఉన్న వానాకాలం ధాన్యం కొనుగోలును త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజాపాలన దరఖాస్తులు ఆన్ లైన్ లో నమోదు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లకు పలు



సూచనలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రతిరోజు నిర్దేశిత లక్ష్యం మేరకు భారత ఆహార సంస్థకు సీఎంఆర్ రైస్ సరఫరా చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, నిర్దేశిత సమయంలోగా జిల్లా నుంచి పెండింగ్ ఉన్న కస్టం మిల్లింగ్ రైస్ సరఫరా పూర్తవుతుందని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం కింద వచ్చిన మొత్తం దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా ఆన్ లైన్ లో నమోదు చేస్తామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, డిపిఓ హరికిషన్, డిసిఓ విజయకుమారి, డిసిఎస్ఓ శ్రీలత, ఎడి అగ్రికల్చర్ సరిత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**పగడాల నాగరాజు అతని బినామీ దారులపై కేసులు నమోదు చేయాలి**

**ఇంటిపై సర్వహక్కులు కలిగిన మాకు ప్రభుత్వం న్యాయం చేయాలి**

**విలేకరుల సమావేశంలో బాధితులు**




టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్, బోడెపూడి స్తూపం సమీపంలో 15-16-152 గల ఇంటి విషయంలో కోర్టు నుండి స్టేటస్కో ఆర్డర్ ఉన్నప్పటికీ అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకుని దౌర్జన్యంగా ఇంట్లో ఉంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గోలి భానుకుమార్ జిల్లా అధికారులను కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భానుకుమార్ మాట్లాడుతూ.. 1990లో గట్టయ్య సెంటర్లో 15-16-152 గల ఇంటిని మా అన్నయ్య గోలి విశ్వనాథం, అతని భార్య గ్రేసమ్మ కొనుక్కొని జూన్ 2,1990 న రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వారికి పిల్లలు లేనందున తమ్ముడునైన నా కూతురు చైతన్యకు చెందినట్లుగా ఆ ఇంటిని వారు ఏప్రిల్ 6, 2015న వీలునామా రాశారు. అక్టోబర్ 17, 2015 అన్నయ్య విశ్వనాథం చనిపోయారు. విశ్వనాథం చనిపోక ముందే మూడు సంవత్సరాల క్రితమే మా వదిన గ్రేసమ్మ వదిలేసి వెళ్లిపోయి చిలకలూరిపేటలో ఉంటుంది. అన్నయ్య చనిపోయిన తరువాత ఆస్తికోసం వచ్చిన గ్రేసమ్మతో గొడవ జరిగితే, కోర్టు మాకు అనుకూలంగా స్టే ఆర్డర్ ఇచ్చింది. గ్రేసమ్మ చిలకలూరిపేటకు చెందిన తన మేనల్లుడు రేపాకుల రత్నరాజుతో వచ్చి అక్రమ పద్ధతిలో శ్రీహరిబాబు పేరుమీద ఆ ఇంటిని డమ్మీ రిజిస్ట్రేషన్ చేయించుకుని, మరలా దానిని ఖమ్మంకు చెందిన పగడాల నాగరాజుకు రూ. 36,20,000లకు అమ్మినట్టు వ్రాసుకున్నారు. నాగరాజు ఆ ఇంటిని అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఇంట్లో ఉంటున్న చైతన్యను బలవంతంగా గెంటేసి తన బినామీ ఎస్కే అబ్బాస్ ను ఆ ఇంట్లో కిరాయికి ఉంచుతున్నాడు. ఇట్టి విషయమై సిపి, కలెక్టర్, పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కాలేదు. పగడాల నాగరాజు అధికారులను తప్పుదోవ పట్టించి ఇంటిని ఆక్రమించుకునేందుకు అధికార పార్టీ అందండలతో కుటిల రాజకీయాలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. గత ప్రభుత్వం ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో అధికారుల దగ్గర నాగరాజు ఆటలు సాగవని తెలిసి ఈ నెల 4న ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి మా ఇంటి వద్దకు వెళ్లితే దాడి చేసినట్లు మాపైనే కేసులు నమోదు చేయించారు. సదరు ఇంటిపై ఉన్న మా హక్కు పత్రాలను, కోర్టు ఆర్డర్లను పరిశీలించి మాకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకొని కోర్టు ఆర్డర్ ను ధిక్కరించి ఇంటిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న పగడాల నాగరాజు, అతని బినామీ అబ్బాస్పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ నేత ముస్తాఫా పై ఉన్న రౌడీషీట్ ను హైకోర్టు కొట్టి వేయడం జరిగిందని, అయినా కూడా కొందరు వ్యక్తులు ముస్తఫాను రౌడీ షీటర్ అంటూ విమర్శించే వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఇకపై ఎవరైనా రౌడీ షీటర్ అంటూ వ్యాఖ్యానిస్తే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వాడపల్లి వెంకటేశ్వరావు, నక్క సుమన్, యోహాన్, సుభాని, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీలపై ఉక్కు పాదం మోపిన అధికారులు

**పిల్లలతో ఇటుక బట్టీలో పని చేయిస్తే జైలు శిక్ష తప్పదు...**

టైల్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల కేంద్రంలోని రైకూర్ శివారులో చిన్న పిల్లలతో ఇటుక బట్టీల్లో పనిచేస్తున్నారని వార్త రావడం వలన అధికార యంత్రాంగం కదిలింది. చిన్న పిల్లలతో పని చేయిస్తున్న ఇటుక బట్టీల వద్దకు రుద్రూర్ ఎస్సై మరియు సంబంధిత శాఖకు సంబంధించిన అధికారులు అక్కడికి వెళ్లడం జరిగింది. ఇష్టానుసారం ఇటుక బట్టీలు నడిపిస్తే కఠిన చర్యలు తప్పవని సంబంధిత శాఖ అధికారులు ఇటుక బట్టి యజమానులకు హెచ్చరించారు. అదేవిధంగా చిన్నపిల్లలను ఇటుక బట్టీల్లో పని చేయించే వారిపై కఠిన చర్యలు తప్పవని, అక్రమ కలప వినియోగం బట్టిలో జరపరదని అధికారులు స్పష్టం చేసారు. మరి అదే విధంగా గుట్ట ప్రాంతాలకు సంబంధించిన భూములను ఇటుక బట్టి యజమానులు ఆక్రమించారనే విమర్శలు సర్వత్వం వినబడుతున్నాయని, ఇటుక బట్టీలపై మరియు ఆ యజమానుల పైన పూర్తి విచారణ జరుపుతామని సంబంధ శాఖ అధికారులు తెలపడం జరిగింది.

## ఆటో డ్రైవర్లకు అండగా ఉంటాం... అధైర్య పడొద్దు

**- మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి**



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎవరూ అధైర్య పడవద్దని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆటో డ్రైవర్లకు హామీ ఇచ్చారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఐటీ హబ్ , ఎన్టీఆర్ సర్కిల్ ,బల్లేపల్లి అడ్డాలకు చెందిన సుమారు 200మంది ఆటో డ్రైవర్లు ఐ ఎన్ టీ యూ సీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ ఆధ్వర్యంలో తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో ఐ ఎన్ టీ యూ సీ యూనియన్ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. పార్టీ మేనిఫెస్టోలో ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి రూ. 12,000/- లతో పాటు సంక్షేమ బోర్డు ఏర్పాటుకు హామీ ఇచ్చిందని అన్నారు. గతంలో మంత్రి పొంగులేటి ఆటో డ్రైవర్లకు హెల్త్ కార్డులు ,ఖాకీ చొక్కాలు ఇచ్చారని ఎల్లప్పుడూ శ్రీనివాస రెడ్డి సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు సైదులు, ఉపాధ్యక్షులు బొల్లిని నాగరాజు యాదవ్, కోశాధికారి తోట సైదులు, నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, ఉపాధ్యక్షులు పాషా, ప్రవీణ్, నాయకులు యం. నాయుడు, అడ్డా కమిటీ సభ్యులు వీరెందర్ రెడ్డి, బాలకృష్ణ, శంకర్, వీరబాబు, శంకర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచ లో అక్షంతలు వితరణ.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ గ్రామంలో అయోధ్య రామ మందిరం నుంచి వచ్చినటువంటి అక్షంతలు వితరణ ప్రతి గడపగడపకు అందజేయటం జరిగింది

## నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్



.టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల పి.ఆర్.టి.యు.టి.ఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ సాగర్ మరియు ఎస్ఐ . ఈ కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ రమణ రావు, బి ప్రభాకర్ రెడ్డి.

## కొనసాగుతున్న మల్లన్న స్వామి సట్టి పండగ...



టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి

గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన శ్రీ మల్లికార్జున స్వామి కి సట్టి పండుగ సందర్భంగా గొల్లకురుమ భక్తులు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామ శివారులోని కొండల్లో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తారు. ప్రతి ఏడాది మార్గశిర మాసంలో పౌర్ణమి తరువాత వచ్చే ఆదివారాల్లో గొల్ల కురుమ కులస్తులు సట్టి పండుగ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ, పౌర్ణమి తరువాత వచ్చే ఐదు వారాల్లో భక్తులు బెల్లంతో తయారుచేసిన నైవేద్యాలను బోనాలుగా శ్రీ మల్లికార్జున స్వామికి సమర్పిస్తారు. ఈమేరకు ఆదివారం డోలు, బాజాల తో కొండపై గల



స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా ఆలయ పూజారి బలరాం యాదవ్ మాట్లాడుతూ...గతంలో ఠాణాకలాన్ గ్రామ శివారులో ఉన్న శ్రీ మల్లికార్జునస్వామి తను ఏకాంతం కొరకు ఈ గుట్టపై కొలువుతీరడం దీంతో అప్పటి నుండి చుట్టుపక్కల గ్రామాల్లోని భక్తులు కొండపై గల స్వామికి ఆదివారాలలో సట్టి పండగ నిర్వహించి నైవేద్యాలు బోనాల రూపంలో సమర్పించడం జరుగుతుందన్నారు. సట్టి పండగలో జిల్లా నలుమూలల నుండే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక నుండి కూడా గొల్ల కురుమ భక్తులు విశేషంగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. అలాగే అక్కడే వంటలు వండుకొని వనభోజనాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. సట్టి వారాలలో తప్ప ఇతర సమయాల్లో భక్తులు రాకపోవడంతో ఆలయం అభివృద్ధికి నోచుకోలేదని 5 వారాలలో సుమారు 5 వేలకు పైగా భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారన్నారు. ప్రజాప్రతినిధులు గానీ ప్రభుత్వం గానీ ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని భక్తులు కోరుతున్నారు.

## జానకంపేట్ లో రాముని అక్షింతల పంపిణీ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రామ జన్మభూమి అయోధ్యలో రామ మందిర్ నిర్మాణం పనులు పూర్తి చేసుకొని, రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధ్వర్యంలో నిర్మించబడుతున్న భవ్య,దివ్య బల రాముడి విగ్రహప్రతిష్ట, ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజాఅక్షింతలు దేశం మొత్తం ఇంటింటికి అందించడమే లక్ష్యంగా అయోధ్య రామ అక్షింతలు వితరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎడపల్లి మండలంలోని జానకంపేట్ లో కొనసాగుతుంది. ఈ మేరకు విహెచ్పి, బీజేపీ, పతంజలి యోగ కేంద్రం సభ్యులు తదితరులు అక్షింతలు పంపిణీ చేశారు. ఇంటింటికి తిరు



గుతూ అక్షింతలు వితరణ చేశారు. ఈ నెల22 న నిర్వహించాల్సిన కార్య క్రమాలు వివరించారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లా డుతూ. దాదాపు 500 సంవత్సరాల హిందు వుల కల రామ జన్మ భూమి అయోధ్యలో రామ మందిర నిర్మాణం పూర్తి చేసుకునిఈ నెల 22న ప్రారంభోత్సవం సందర్భంగా కల నెర వేరుతున్న శుభ సందర్భంగా ప్రజలందరూ పండుగ చేసుకునేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు.

## నాగులవంచలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ గ్రామంలో 2003-2004 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 20 సంవత్సరాల తర్వాత విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం జరిగింది .ఈ సందర్భంలో వారికి చదువు చెప్పిన గురువులని సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమానికి రాము శ్రీకాంత్ రాజేష్ శ్రీను కృష్ణవేణి కవిత స్వాతి విద్యార్థులందరూ పాల్గొనడం జరిగింది.

## స్పార్క్ మైండ్ ప్రైవేట్ స్కూల్ గుర్తింపు వెంటనే రద్దు చేయాలని ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త ౨ బాన్సువాడ:

ప్రభుత్వ నియమ నిబంధన లకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బాన్సువాడ పట్టణంలోని స్పార్క్ మైండ్ ప్రైవేటు పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని సోమవారం స్థానిక ఎంఈఓ కార్యాలయం ముందు హిందూ సంఘాలు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలోధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాలు, విద్యార్థి సంఘాలప్రతినిధులు,తదితరులు, పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
09-01-2024


# పరిష్కార స్వభావం కలిగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

పరిష్కార స్వభావం కలిగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన "గ్రీవెన్స్ డే"లో పలు సమస్యలకు సంబంధించి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి తగు చర్యలకై సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంకు చెందిన గుడిమెట్ల కన్యాకుమారికి సర్వేనెం.178/యులో 0.0650 ఎకరాలు మిస్సింగ్ సర్వేనెం.కు సంబంధించి, చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంకు చెందిన మార్కపూడి నాగేశ్వరరావుకు సర్వేనెం.237/అ/3,లో 0.37 గుంటలు, 237/6/4/2/2లో 0.0950 గుంటల సక్సేషన్‌కు సంబంధించి, కల్లూరు మండలం రఘునాథగూడెంకు చెందిన మారీదు సీతారామవమ్మకు సర్వేనెం.46/ఆ/2/2లో 0.19 గుంటల సక్సేషన్ సమస్యలను జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కారం చూపి ఉత్తర్వు ప్రతులను జారీచేశారు. కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామంకు చెందిన రైతులు తమ చేలకు కరెంటు కనెక్షన్ ఇప్పించగలరని, 30 డిడిలు తీసి చెల్లింపులకు సిద్ధంగా ఉన్నామని తమకు కరెంటు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్యకై విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీరుకు సూచించారు. కల్లూరు మండలం నూతనకల్ శివారు హనుమతండాకు చెందిన బి.శ్రీదేవి తాను తన మరిది బానోతు



జోశ్యగారి వద్ద 1 ఎకరము 10 కుంటల వరి పొలము, తన మరదలు ఇ.రలిజా వద్ద 12.1/2 కుంటలు కొనుగోలు చేయడం జరిగిందని, అట్టి భూమికి సంబంధించి తల్లాడ తహాశీల్దారు కార్యాలయంలో సమర్పించడం జరిగినది. పట్టాదారు పాసుపుస్తకము జారీచేయబడలేదని, అట్టి భూమికి రైతుబంధు కూడా రావడం లేదని తనకు పట్టాదారు పుస్తకము, రైతుబంధు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తల్లాడ తహాశీల్దారు ఆదేశించినారు. సత్తుపల్లి పట్టణంకు చెందిన చిత్తలూరి నరసింహారావు, కోటేశ్వరరావు, ప్రతాప్‌రెడ్డి, ఒగ్గు భగవన్‌రెడ్డి, కె.సత్యనారాయణ, టి.చిట్టెమ్మలు సత్తుపల్లి మున్సిపాలిటీ పట్టణంలో మెయిన్‌రోడ్ ప్రక్కన ఉన్న వెంకటేశ్వర బార్ అండ్ రెస్టారెంట్ ప్రక్కన ఉన్న రోడ్‌కు మంజూరైన సిమెంటు రోడ్డును త్వరితగతిన పూర్తిచేయింగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్త సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. కొణిజర్ల మండలం మల్లుపల్లి గ్రామంకు చెందిన రైతులు తాము ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలు ఉన్న వ్యవసాయ భూములు నీటి సదుపాయం లేక పంటలన్నీ ఎండిపోవడం జరుగుతుందని, పంటల సంరక్షణకు బోరు బావులు వేసుకోవడానికి అనుమతించ గలరని సమర్పించిన దరఖాస్తును ప్రభుత్వ నిబంధనలన మేరుకు తగు చర్య నిమిత్తం భద్రాచలం గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారికి సూచించారు. కూసుమంచికి చెందిన షేక్ గోరేమియా తాను హెూటల్ వ్యాపారం చేసుకొని జీవిస్తున్నానని తన హెూటల్ వద్దగల పెద్దమోరీ ద్వారా బస్టాండ్ నుండి వచ్చే మురుగునీటిని మోరీద్వారా వదలడం ద్వారా దుర్వాసనతో ఉండలేకపోవడం జరుగుతుందని అట్టి సమస్యను పరిశీలించి తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం కూసుమంచి ఎంపిడిఓను ఆదేశించారు. ఖమ్మం నగరం ధంసలాపురం కొత్తకాలనీకి చెందిన సోమనబోయిన రజిత తాను డిగ్రీ చదువుకొని కంప్యూటర్ పిజిడిప్లొమా చేసియున్నానని తాను ఒంటరి మహిళనని తనకు మీసేవా కేంద్రంకు అనుమతి ఇప్పించగలరని, పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామంకు చెందిన జోనెబోయిన అన్నపూర్ణ మీ సేవా కేంద్రంకు అనుమతించగలరని సమర్పించిన దరఖాస్తులను తగు చర్య నిమిత్తం ఈ డిస్ట్రిక్ మేనేజర్‌కు సూచించారు. గ్రీవెన్స్ డే"లో అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్, ఆర్‌డిఓ గణేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భగీరథ నీళ్లు లేక ప్రజల ఇబ్బందులు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని 17గ్రామ పంచాయతీలకు గత 10రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్ అయింది. గ్రామ పంచాయతీ ట్యాంకర్లు ఉన్నా సరిపడా నీరు సరఫరా చేయడంలేదు. దీంతో స్థానికులు గత్యంతరం లేక పాత మినీ వాటర్ ట్యాంకులు,వ్యవసాయ బోర్ల నుంచి నీటిని తెచ్చుకొం టున్నారు.పది రోజులుగా నల్లా నీళ్లు రాకున్నా పట్టించుకునే వారు లేరని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాగా,సింగూరు నీటి పంప్ వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ జాయింట్ తెగిపోయి లీకేజీ అవుతుందని,దీంతో భగీరథ నీటి సరఫరా ఆగిపోయిందని భగీరథ గ్రిడ్ ఏఈ చంద్రకాంత్ శర్మ తెలిపారు.సింగూరులో మరమ్మత్తులు పూరయ్యాయని సోమవారం నుంచి భగీరథ నీరు అన్ని గ్రామాలకూ సరఫరా అవుతుందని ఆయన చెప్పారు.

## జగదీశ్వర్ గౌడ్ సహకారంతో వివేకానంద నగర్ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలని అభివృద్ధి చేస్తాం..

**విద్యకల్పన ఏకాంత్ గౌడ్**

**హ్యాట్రిక్ ఎమ్మెల్యే అని చెప్పుకునే ఎమ్మెల్యే... ? వివి నగర్ ప్రభుత్వ పాఠశాల సమస్య లు కనపడలేదా....? విద్యకల్పన ఏకాంత్ గౌడ్. ..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సూచన మేరకు వివేకానంద నగర్ డివిజన్ లో వెంకటేశ్వర్నగర్ లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలోని సమస్యల పై పర్యవేక్షణ చేయడం జరిగింది, ఈకార్యక్రమంలో ఏకాంత్ గౌడ్ మాట్లాడుతు హ్యాట్రిక్ ఎమ్మెల్యే అని చెప్పుకునే బిఆర్ ఎస్ నాయకులకు వివేకానంద నగర్ డివిజన్ లోని ప్రభుత్వ పాఠశాల సమస్య లు కనపడలేదా, వెంకటేశ్వర నగర్ లో 750 మంది పెదపిల్లలు చదువుకునే జిల్లా పరిషత్ స్కూల్ లో గత పది సంవత్సరాలనుండి విద్యార్థులకు తగ్గటుగా బాత్రూంలు నిర్మించలేకపోవడం ,విద్యార్థులకు అనుగుణంగా సోషల్, బయలాజి కి సంబంధించి ఇద్దరు మాత్రమే ఉండటం, స్కైవేంజర్లు, లేకపోవటం వంట్టి సమస్యలు పై ఇప్పటివరకు దృష్టి పెట్టక పోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రస్తుతం స్కూల్ లోని సమస్యలను జగదీశ్వర్ గౌడ్ ద్వారా,ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తామన్నారు, ఈకార్యక్రమంలో పల్నాటి అశోక్,గణేష్ గౌడ్, జీతేందర్, మర్ల శ్రీను, వినోద్, బొట్టు శ్రీను, షాలిని, నాగమణి, తదితరులు పాల్గొన్నారు...

## ఎంఆర్‌పిఎస్ యాదద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోయ లింగస్వామి



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామనికి చెందిన బోయ లింగస్వామిని ఎంఆర్‌పిఎస్ యాదద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన బోయ లింగస్వామిని ఏంఆర్ పిఎస్ వ్యవస్థాపక అద్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నియమిస్తు ఉత్తర్వులను జారీ చేసినట్లు ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ భువనగిరిలో నిర్వహించినా సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మండల అధ్యక్షులుగా కోన సాగుతున్న తనను మాదిగే జాతి అభివృధి కోసం చేస్తున్న సేవాలను గుర్తించి జిల్లాలో అత్యంత కీలకమైన పదవి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు వ్యవస్థాపక అధ్యక్షులు సామాజిక పరివర్తకులు మందకృష్ణ మాదిగ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అద్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ జిల్లా అద్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. అలాగే జిల్లా లో ఎంఆర్‌పిఎస్ ఉధ్యామంలో, మాదిగ జాతి ప్రయేజనాల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. బోయ లింగ స్వామి మాదిగను ఎంఆర్‌పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించినందుకు ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. గోవింద్ నరేష్ మాదిగ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు, వారి ప్రయోజనాలను కాపాడేందుకు కృషి చేయడం జరుగుతుందని బోయ లింగస్వామి మాదిగ తెలిపారు.

## జీడిమెట్ల నూతన సీఐ శ్రీనివాస్ రావుకి శుభాకాంక్షలు తెలిపిన..

**బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రావు ని, బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో రవిసింగ్ మిత్రబృందం శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్ కుమార్, సుదర్శన్ రావు, జగన్, తదితరులు పాల్గొన్నారు.

## సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని కలసిన కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి. ని మర్యాదపూర్వకంగా కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు. కలవడం జరిగింది .ఈ కార్యక్రమంలో సేరి సతీష్ రెడ్డి కూకట్పల్లి మాజీ అధ్యక్షులు . కొమ్మిశెట్టి దినేష్, అరవింద్ రెడ్డి దిండి, కృష్ణ, రాజేష్, కూకట్పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ అనిల్ రెడ్డి. బోయిన్పల్లి డివిజన్ రాజు. కృష్ణ ఫతేనగర్ డివిజన్ కృష్ణ బాలాజీ నగర్ డివిజన్ నహీం, అల్లావుద్దీన్, మహిళా నాయకులు పొన్నం రజిత, నాగమణి, సంధ్య,తదితరులు పాల్గొన్నారు..

## గద్దర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**డిప్యూటీ సిఎంకు వినతిపత్రం అందించిన అంతడపుల నాగరాజు**

టైమ్స్ అఫ్ వార్త - మందమర్రి:



ప్రజా యుద్ధ నౌక, ప్రజాకవి, గాయకులు గద్దర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకుడు, జాతీయ కళాకారుడు అంతడుపుల నాగరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టీ విక్రమార్క కు ఆయన నివాసం లో వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా పదవి భాధ్యతలు చేపట్టిన మల్లు భట్టి విక్రమార్క కు శుభాకాంక్షలు తెలుపుతూ, శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ, పీడిత వర్గాల ప్రజల కోసం, తెలంగాణ విముక్తి కోసం గద్దర్ అలుపెరుగని పోరాటం చేశాడన్నారు. దేశంలో, రాష్ట్రంలో సెక్యులర్ పార్టీ రావాలని తన చివరి శ్వాస వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావాలని గద్దర్ తపించాడని తెలిపారు. తన చివరి నినాదంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలకు పిలుపు నిచ్చారని గుర్తు చేశారు.జనవరి 31న గద్దర్ 77వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఇట్టి విషయంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విక్రమార్క సానుకూలంగా స్పందించారని తెలిపారు.

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్‌ని కలసిన..**

## కోఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఎం ఎస్ ఎం ఈ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు..

**కూకట్ పల్లి లో జరిగిన కబ్జాల విషయం పై సిఎం దృష్టి కి తీసుకెళతాం**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ నరసాపూర్ చౌరస్తా లో ఉన్న కోఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఎం ఎస్ ఎం ఈ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అందులో భాగంగానే స్థల వివాద విషయంపై ఆయనతో చర్చించడం జరిగింది దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు త్వరలోనే ఇట్టి విషయంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పడం జరిగింది కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు నర్సింగ్ రావు గౌడ్ సెక్రటరీ సురేంద్రబాబు సభ్యులు మహేష్ అగర్వాల్ మధుసూదన్ దిలీప్ రమేష్ శంకర్ రెడ్డి పెద్దిరెడ్డి పురుషోత్తం రెడ్డి మహిళా కాంగ్రెస్ నాయకురాలు పుష్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బి.ఎల్.ఎఫ్) అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధం

**బిఎల్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్లు -దండి వెంకట్, కే. పర్వతాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్-(బిఎల్‌ఎఫ్) తెలంగాణలోని 16 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తుందని బిఎల్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్లు దండి వెంకట్, వనం సుధాకర్, నూనె వెంకట్ స్వామిలు అన్నారు. వారు సోమవారం నల్లకుంట బి ఎల్ పి రాష్ట్ర కార్యాలయంలో బిఎల్‌ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం బిఎల్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కె.పర్వతాలు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బిఎల్‌ఎఫ్ భాగస్వామ్య రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎల్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ మాట్లాడుతూ.. "తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పడిన బిఎల్‌ఎఫ్ కాంగ్రెస్, బీఆర్ఎస్ ,బిజెపి ,ఎంఐఎం పార్టీలకు ప్రత్యామ్నాయంగా రాజకీయ పోరాటం చేస్తుందని చెప్పారు. బిజెపి, ఎంఐఎం పార్టీలు రెండు మతోన్మాద రాజకీయాలు చేస్తుంటే, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఆధిపత్య ఆర్థిక దోపిడి విధానాలు అనుసరిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వందరోజుల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాల ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం తో కోరారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా వామపక్ష, సామాజిక రాజకీయ పార్టీలు బిఎల్‌ఎఫ్ కూటమితో కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో సంఘటితంగా రాజకీయ పోరాటం చేయాలని పిలుపు ఇచ్చినారు. ఈ సమావేశంలో బిఎల్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, వరికల్ గోపాల్, పోతుగంటి కాశి, చిట్టి మల్లేష్ శ్రవణ్ కుమార్ యోధ, ఉయ్యాల లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సుల్లో ఒరిజినల్ కార్డులే చూపాలి

(మొదటి పేజీ తరువాయి)..

ఉచితమే కాబట్టి, జీరో టికెట్ తీసుకోవడం ఎందుకు? అని కొందరు ప్రయాణీకులు సిబ్బందితో వాదనకు దిగుతున్నారనీ, ఇది సరికాదనీ, జీరో టికెట్ల జారీ ఆధారంగానే ఆ డబ్బును ఆర్టీసీకి ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ చేస్తుందని వివరించారు. జీరో టికెట్ లేకుండా ప్రయాణిస్తే ఆర్టీసీకి నష్టం చేసిన వారవుతారనీ, అందవల్ల ప్రతి మహిళ తప్పనిసరిగా జీరో టికెట్ తీసుకోవాలని చెప్పారు. జీరో టికెట్ తీసుకోకుండా ప్రయాణిస్తే%ా%దాన్ని చెకింగ్‌లో గుర్తిస్తే డ్రైవర్, కండక్టర్ల ఉద్యోగం ప్రమాదంలో పడుతుందనీ, టిక్కెట్‌లేని ప్రయాణీకులకు రూ.500 వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ప్రజలు ఈ విషయంలో ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
09-01-2024



## పశుమిత్రలకు కనీస వేతనం చెల్లించాలి

**ప్రజావాణి లో జిల్లా కలెక్టర్. కు వినతిపత్రం**

**సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



పశు మిత్రలకు కనీస వేతనం చెల్లించాలని పశు మిత్ర వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పశు మిత్రల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పశు మిత్ర వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శులు నాగమణి, లావణ్య లు మాట్లాడుతూ, ఐకేపీ ద్వారా గత ప్రభుత్వం తమకు ట్రేనింగ్ ఇచ్చిందని, గత 8 సంవత్సరాలుగా తాము గ్రామాల్లో రైతులకు ఉన్న పశువులు అనారోగ్య బారిన పడితే వైద్యం అందించాము కానీ ప్రభుత్వం మాత్రం తమకు ఎలాంటి వేతనాలు ఇవ్వలేదని అన్నారు. ఇప్పుడు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అలోచించి తమకు న్యాయం చేయాలని కోరారు. తమకు కనీస వేతనాలు, పీఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, పశుమిత్రల సమస్యలు పరిష్కరించడంలో గత రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పశు మిత్రల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పశు మిత్ర వర్కర్స్ యూనియన్ సభ్యులు సరోజ, శ్యామల, సరిత, రమ్య, శైలజ, శారద, స్వప్న, జ్యోతి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు ఉద్యోగులకు సర్వసాధారణం..

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి



బదిలీలు ఉద్యోగులకు సర్వసాధారణం అని మహబూబాబాద్ నుండి బదిలీ కాబడి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా నియమితులైన శశాంక అన్నారు. ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలోని పి.ఎస్.ఆర్. కన్వెన్షన్ హాల్ లో నూతన జిల్లా కలెక్టర్ గా విచ్చేసిన అద్వైత్ కుమార్ సింగ్ కు స్వాగతం పలుకుతూ...రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా బదిలీ కాబడిన శశాంక కలెక్టర్ గారిని జిల్లా అధికార యంత్రాంగం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత కలెక్టర్ శశాంక మాట్లాడుతూ... బదిలీలు ఉద్యోగులకు సర్వసాధారణం అని అన్నారు. తన హయాంలో సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం, మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, నర్సింగ్ కళాశాల నిర్మించుకోవడం సంతృప్తి నిచ్చిందన్నారు. జన్మనిచ్చిన తల్లి అందించిన ధైర్యం, తెగువ, పట్టుదల, ప్రతి పనిలోనూ ముందడుగు వేయించిందని, కన్న తండ్రి నుండి నిజాయతీతో రాణిస్తూ...అర్ధాంగి సహకారం తోడవడంతో తనవంతు కర్తవ్యం నిర్వహించానన్నారు. ఈ ప్రాంత ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు నన్ను ఆదరించి నేను చేపట్టిన ప్రతి పనిలో భాగస్వామ్యం అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. అదే సహకారం ప్రస్తుత కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు అందించాలని కోరారు. అనంతరం వివిధ శాఖల అధికారులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక గారికి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని పురస్కరించుకుని సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పలువురు అధికారులు, సిబ్బంది మెమెంటోలు, పూల బొకే లు అందించి శు భాకాంక్షలు ,కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఐ.టి.డి.ఓ. పీఓ.అంకిత్ కుమార్, జడ్పి సి.ఈ.ఓ.రమాదేవి, డి.ఆర్.డి.ఏ.పీడీ సన్యాసయ్య, ఉద్యాన శాఖ సూర్య నారాయణ, పశుసంవర్ధక శాఖ అధికారి, ఇతర జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు, తహశీల్దార్ లు, ఎంపిడివోలు, ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు అధికారులు పరిశీలించి పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



సోమవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా నరసింహులపేట మండలం రామన్నగూడెం కు చెందిన నారాయణరెడ్డి తన తల్లి స్వాతంత్ర్య సమరయోధురాలని తనకు ప్రభుత్వం వారు అందించిన భూమికి సంబంధించి భూ పత్రాలు ఇంతవరకు అందలేదని రికార్డుల పరంగా అట్టి సర్వే లో వేరే వారు అనుభవిస్తున్నారని విచారాణ చేపట్టి భూమి పత్రాలు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. తొర్రూరు మండలం కర్కాల గ్రామ శివారు కు చెందిన పి.ఉ మామహేశ్వర్ తనకు వారసత్వంగా పొందిన భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా పట్టా చేసుకున్నారని వారి పేరుపై ఉన్న పట్టాను రద్దు చేసి తనకు న్యాయం చేయాలని కోరారు దంతాలపల్లి మండలం రామవరం గ్రామానికి చెందిన కత్రోజు బ్రహ్మోచారి తను దివ్యా%శీ%గుడినని తనకు ప్రభుత్వం వికలాంగులకు వివాహ ప్రోత్సాహకం క్రింద లబ్దిని చేకూర్చి తన ఆర్థిక వృద్ధి కి సహాయం చేయాలని కోరారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన (71) దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారం కోసం ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జెడ్పీ సీఈఓ రమాదేవి జిల్లా అధికారులు, మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం బూట్లతో ప్రమాదాల బారిన కార్మికులు

**పేరుకే పరిమితమైన రక్షణ చర్యలు**

**సమయానికి అందని బూట్లు**



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి






ప్రకృతికి విరుద్ధంగా భూగర్భంలో విధులు నిర్వహించే సింగరేణి కార్మికులకు యాజమాన్యం నాసిరకమైన బూట్లు సరఫరా చేయడంతో అవి నెల రోజులు గడవక ముందే పనికి రాకుండా పోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాసిరకం బూట్లు సరఫరా చేయడంతో ఆ బూట్లు సరిగ్గా నెలరోజుల సైతం రావడంలేదని, కొద్ది రోజులకే బూట్ల బాటమ్ అరిగిపోవడం లేదా బూట్లు చినిగిపోవడం జరుగుతుంది. దానితో నాసిరకం బూట్లతో విధులు నిర్వహించలేకపోతున్నామని కార్మికులు వాపోతున్నారు. నాసిరకం బూట్లు వాడటం వలన కార్మికులు జారిపడి, గాయాల పాలైన సంఘటనలు అనేకం కలవు. రక్షణ పై ఎల్లప్పుడూ దృష్టి సారించాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని నినాదించే సింగరేణి యాజమాన్యం కార్మికులకు నాసిరకం బూట్లు సరఫరా చేయడంతో రక్షణపై ఉపన్యాసాలు కేవలం ప్రకటనలకే గాని ఆచరణకు కాదా అని పలు కార్మిక సంఘాల యాజమాన్యాన్ని విమర్శిస్తున్నారు. కార్మికులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి నాణ్యమైన బూట్లు అందించాల్సి ఉండగా యాజమాన్యం నాణ్యత లేని నాసిరకం బూట్లు సరఫరా చేస్తూ, అవి కూడా సమయానికి సరఫరా చేయడం లేదని విమర్శలు సైతం కలవు. గత డిసెంబర్ మాసంలో సరఫరా చేయవలసిన బూట్లు నేటికీ సరఫరా చేయలేదు. వెంటనే సరఫరా చేసిన మరల సరఫరా తేదీ ఆరు నెలలు కాలేదంటూ మరలా ఇచ్చే సమయానికి బూట్లను ఇవ్వకుండా యాజమాన్యం తాత్సారం చేస్తుందనే ఆరోపణలు సైతం కార్మిక వర్గంలో కలదు.ఒక్కోసారి బూట్లు అందిన లోపల ధరించే సాక్స్ అందని సందర్భాలు సైతం కలవని, దాంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు తెలుపుతున్నారు.ఏరియా పక్క నున్న శ్రీరాంపూర్ ఏరియాలో కార్మికులకు బూట్లను అందించగా, మందమర్రి ఏరియాలో మాత్రం బూట్లు అందించకపోవడంతో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.సింగరేణి వ్యాప్తంగా ఒకేసారి అందించాల్సి ఉండగా ఒక్కో ఏరియాలో ఒక్కోసారి అందిస్తున్నారా అని కార్మిక సంఘాలు యాజమాన్యాన్ని ప్రశ్నిస్తున్నాయి. అదేవిధంగా కార్మికులకు అందించే రక్షణ పరికరాలలో మరో అతి ముఖ్యమైన హెల్మెట్లను సైతం నాసిరకమైనవి అందజేస్తున్నారని కార్మికులు వాపోతున్నారు. ద్విచక్ర వాహనంపై విధులకు హాజరయ్యే కార్మికులు హెల్మెట్ లేనిదే మాస్టర్ వేసుకోము, విధుల్లోకి తీసుకోమని, ఉత్తర్వులు జారి చేసి, కార్మికులు వేధిస్తున్న యాజమాన్యం, కార్మికులకు అందించే రక్షణ పరికరాలు ఎందుకు నాణ్యమైనవి, సకాలంలో అందించడం లేదని కార్మిక వర్గం ప్రశ్నిస్తుంది. చలికాలం ముగిసే కాలం సమీపిస్తున్నప్పటికీ ఇంతవరకు కార్మికులకు యాజమాన్యం అందించవలసిన గరం కోట్లు పూర్తి స్థాయిలో నేటికీ అందించలేదు.అదేవిధంగా ఏరియాల్లో సుమారు గత సంవత్సరం కాలంగా కార్మికులకు రక్షణ పరికరాల తోపాటు పనిముట్లు, టూల్స్ సైతం సకాలంలో అందడం లేదనే విమర్శలు ఉన్నాయి.దీనికి సింగరేణి ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమా, అధికారుల నిర్లక్ష్యమా, మరింకేదైనా ఉందా అని అనుమానాలు కలుగుతున్నాయి. ఇప్పటికైనా గెలిచిన సంఘాలు యాజమాన్యం పై ఒత్తిడి తెచ్చి, కార్మికులు గతంలో మాదిరి బాటా కంపెనీ బూట్లను లేదా నాణ్యమైన బూట్లను సమయానికి సరఫరా చేయాలని కార్మిక వర్గం కోరుతుంది.

### గెలిచిన సంఘాల అసమర్థతతోనే కార్మికులకు అందని ప్రయోజనాలు

**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్**




సింగరేణిలో ఇంతకు మును పు గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సకాలంలో స్ట్రక్చరల్ సమావేశాలు నిర్వహించ కుండా కేవలం పైరవీలకే పరిమితం కావడం, కార్మికుల సమస్యలపై యాజమాన్యాన్ని నిలదీయక పోవడం లాంటి తదితర గెలిచిన సంఘాల అసమర్థ తోనే కార్మికులకు అందాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందడం లేదు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికులకు అందాల్సిన రక్షణ పరికరాలు, పనిముట్లు నాణ్యమైనవి సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటూ, ఎప్పటికప్పుడు నిర్ణయత్మాక సమావేశాల్లో దీర్ఘకాలిక ఒప్పందాలు చేసుకుంటూ,కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

# ప్రమాదంలో గాయపడిన సీనియర్ మైనింగ్ సర్దార్ మృతి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి: సింగరేణి సంస్థ ఏరియాలోని కాసిపేట 2గనిలో డిసెంబర్ 22,2023న విధి నిర్వహణలో జారిపడి, గాయాల పాలైన సీనియర్ మైనింగ్ సర్దార్ మచ్చ రమేష్(37) సోమవారం గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కన్నుమూశారు. డిసెంబర్ 22న గనిలో జారిపడిన రమేష్ ఎడమ కాలు మడమ వద్ద ప్యాక్చర్ కావడంతో అతనిని రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి, అటునుండి గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి మెరుగైన చికిత్స కొరకు పంపించగా, వైద్యం పొందుతూ రమేష్ సోమవారం మృతి చెందాడు.మృతుడు కరీంనగర్ జిల్లా కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందగా,మృతునికి భార్య రోజా, 8సంవత్సరాల పాప, 5సంవత్సరాల బాబు, తల్లి శకుంతల కలరు. గనిలో జారిపడిన సంఘటనలో సీనియర్ మైనింగ్ సర్దార్ మృతి చెందిన సంఘటన సింగరేణి వ్యాప్తంగా కలకలం సృష్టించింది. ఈ నేపథ్యంలో ఆసుపత్రికి చేరుకున్న పలు కార్మిక సంఘాల నాయకులు రమేష్ మరణించారని ఆరోపిస్తూ, ఆసుపత్రి ఎదుట ఆందోళన నిర్వహించారు. కాగా రమేష్ మరణ వార్త తెలియగానే అతని కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.





మృతుడు రమేష్ ఫైల్ ఫోటో

### రమేష్ కుటుంబానికి అండగా నిలపడుతాం

గనిలో జారి పడి, గాయలపాలై 18 రోజులు గడిచిన మచ్చ రమేష్ కు సరైన చికిత్స అందించకుండా సింగరేణి వైద్యులు, యాజమాన్యం నిర్లక్ష్యం చేయడంతోనే రమేష్ మృత్యువాత పడాల్సి వచ్చిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) నాయకులు, ఏఐటియుసి సబ్ కమిటీ మైనింగ్ స్టాఫ్ నాయకులు ఆరోపించారు. గోదావరిఖని ఏరియా ఆసుపత్రిలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శులు శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, ఇతర నాయకులు సందర్శించి, రమేష్ భౌతిక ఖాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు, ఏఐటీయూసి మైనింగ్ స్టాఫ్ నాయకులు మాట్లాడుతూ, రమేష్ కుటుంబానికి అండగా ఉంటామని, అతని కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలిపారు. రమేష్ మృతిని గని ప్రమాదంగా గుర్తించి, అతని కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లిస్తూ, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రమేష్‌కు వైద్యం అందించడంలో నిర్లక్ష్యంగా నిర్వహించిన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ మైనింగ్ స్టాఫ్ కార్యదర్శి వంగరి రాజేశ్వరరావు, మైనింగ్ స్టాప్ ఇంచార్జ్ గోపతి సత్య నారాయణ, కాసిపేట 2గని ఇంచార్జ్ సుభాష్ చంద్రబోస్, నాయకులు జావేద్, రాజేష్ యాదవ్, నాగేశ్వర నాయక్, తిరుపతి గౌడ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. కాగా గోదావరిఖని ఏరియా ఆసుపత్రిలో ఏఐటీయూసీ ప్రతినిధి బృందం యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లయ్య, కేంద్ర నాయకులు వైవి రావు, మందమర్రి బ్రాంచ్ నాయకులు శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్‌ల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించగా, కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య సారథ్యంలో సింగరేణి డైరెక్టర్లతో చర్చలు నిర్వహించారు. ఇట్టి చర్చల్లో రమేష్ మృతిని గని ప్రమాదంగా గుర్తించి, అన్ని రకాల బెనిఫిట్స్ అందజేయడానికి యాజమాన్యం అంగీకరించిందని, విచారణలో వైద్యుల నిర్లక్ష్యం మూలంగానే రమేష్ మృతి చెందాడని తెలిస్తే, వైద్యులపై చర్యలు తీసుకుంటూ, వారిని సస్పెండ్ చేయడానికి సైతం యాజమాన్యం అంగీకారం తెలిపిందని తెలిపారు.

## 18వ వార్డు ప్రజల సమస్యలను పరిష్కరించండి

**మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం**

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు గాంధీనగర్,ఒర్రెగడ్డ ప్రజలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో పట్టణ మున్సిపాలిటీ కమిషనర్ గద్దె రాజు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వార్డులో రోడ్లు, డ్రైనేజీలు నూతనంగా నిర్మించడంతో పాటు అవసరమైన చోటు మరమ్మతులు చేయాలని కోరారు.అదేవిధంగా వార్డులో మిషన్ భగీరథ పనులు పూర్తి కాలేదని,పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా వీధి దీపాలు ఏర్పాటు కొరకు విద్యుత్ స్తంభాలు, లైట్లు ఏర్పాటు చేయాలని, కాలువలలో పేరుకు పోతున్న చెత్తాచెదరాన్ని తొలగించాలని కోరారు.



సమస్యలపై మున్సిపల్ కమిషనర్ రాజు స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ యువ నాయకులు ఎండి జావీద్ ఖాన్, నాయకులు రాము, వంశీకృష్ణ, శేఖర్, విజయ్, చంటి తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066